



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక　PEN POWER TELUGU DAILY　ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11　సంచిక :127　పేజీలు : 12　సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)　ప్రచురణ : విశాఖపట్నం　శనివారం 11 జనవరి 2025　వెల : 5/-రూ॥

VOLUME :11　ISSUE :127　PAGES : 12　EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )　PUBLISHED : VISAKHAPATNAM　SAT 11 JANUARY 2025　PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur*




## రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు

# సంతకాలు చేశాం

- రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామన్న చంద్రబాబు
- నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని వ్యాఖ్య
- రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశామన్న సీఎం



పెన్ పవర్ డెస్క్:కొత్త ఏడాదిలో రాష్ట్రంలో నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్మాణ రంగం అధ్వానంగా మారిందని అన్నారు. తమను నమ్మిన ప్రజలు 93 శాతం స్ట్రైక్ రేట్ తో విజయాన్ని అందించారని... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్నిర్మాణాన్ని ప్రారంభించామని చెప్పారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నిర్వహిస్తున్న నరెడ్కో ప్రాపర్టీ షోను చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ. 2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారని చంద్రబాబు తెలిపారు. నిర్మాణ రంగంపై 34 లక్షల మంది ఆధారపడి ఉన్నారని చెప్పారు. ఉచిత ఇసుక విధానాన్ని తీసుకొచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చామని అన్నారు. భూ సమస్యలకు సంబంధించి గతంలో ఎన్నడూ చూడని విధంగా దరఖాస్తులు వస్తున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు.

వివరాలు 2లో..

## నేనే క్షమాపణ చెప్పాను..

# మీకు చెప్పడానికి ఏంటి నామోషీ?



- టీటీడీ ఛైర్మన్, సభ్యులు ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణ చెప్పాలన్న పవన్
- కొందరు అధికారులు పని చేయడం మానేశారని మండిపాటు
- కూటమి ప్రభుత్వం 15 ఏళ్లకు తక్కువ కాకుండా ఉండాలని ఆకాంక్ష

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్: తిరుమల తొక్కిసలాట ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ విషాద ఘటనపై టీటీడీ ఛైర్మన్, సభ్యులు ప్రెస్ మీట్ పెట్టి క్షమాపణ చెప్పాలని సూచించారు. తానే క్షమాపణ చెప్పినప్పుడు... మీకు చెప్పడానికి నామోషీ ఏమిటని ప్రశ్నించారు. తాను మాత్రమే దోషిగా నిలబడాలా? అని ప్రశ్నించారు. వీఐపీ ట్రీట్మెంట్ తగ్గించాలని... కామన్ మేన్ ట్రీట్మెంట్ పెంచాలని చెప్పారు.

## రోజా కూడా తిరుమల పవిత్రత గురించి మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉంది

- తిరుమల ఘటన నేపథ్యంలో వైసీపీ నేత రోజాపై పంచుమర్తి అనురాధ మండిపాటు
- ఈ ఘటనను అడ్డుపెట్టుకుని రోజా డ్రామాలు ఆడేందుకు పరామర్శ నెపంతో అక్కడికి వెళ్లారని విమర్శ
- టీటీడీని వైసీపీ నేతలు ఏటీఎం మిషన్‌గా మార్చేశారన్న అనురాధ



పెన్ పవర్ డెస్క్:తిరుమలను ఆదాయ వనరుగా మార్చుకుని, కలి యుగ దైవాన్ని కూడా దోచేసిన వైసీపీ నేత, అవినీ తి అనకొండ రోజా రెడ్డి

వివరాలు 2లో..

## ఢిల్లీలో పాతికేళ్లుగా బీజేపీకి అధికారం దక్కలేదు... అందుకే ద్వేషం పెంచుకుంది



- ఢిల్లీని బీజేపీ నేర రాజధానిగా మారుస్తోందని ఆగ్రహం
- దొంగతనాలు, చైన్ స్నాచింగ్, గ్యాంగ్ వార్‌లు నిత్యకృత్యమయ్యాయని ఆగ్రహం
- మహిళలు బయటకు రావాలంటే భయపడుతున్నారన్న కేజ్రీవాల్

పెన్ పవర్ డెస్క్:పాతికేళ్లుగా బీజేపీకి ఢిల్లీలో అధికారం దక్కలేదని, దీంతో ఇక్కడి ప్రజలపై ఆ పార్టీ ద్వేషం పెంచు కుందని ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్

వివరాలు 2లో..

## వైఎస్ అభిషేక్ రెడ్డి కన్నుమూత



- అనారోగ్యంతో మృతి చెందిన అభిషేక్ రెడ్డి
- భౌతికకాయాన్ని పులివెందులకు తరలిస్తున్న కుటుంబ సభ్యులు
- ఉదయం పులివెందులలో అంత్యక్రియలు

వివరాలు 2లో..

## ప్రాణాలు తీసిన వారిని ఎందుకు కాపాడుతున్నారు?




- తిరుపతి తొక్కిసలాటకు టీటీడీ ఛైర్మన్, ఈవో, అదనపు ఈవో, ఎస్పీ కారణమన్న రోజా
- సమాజ మెప్పు కోసం ఈ విషయాన్ని పవన్ అంగీకరించారని వ్యాఖ్య
- బాధ్యులపై చర్యలను ఎందుకు కోరడం లేదని ప్రశ్న

వివరాలు 2లో..

## చెవిరెడ్డికి హైకోర్టులో షాక్.. క్వాష్ పిటిషన్ కొట్టివేత

- చెవిరెడ్డి పిటిషన్ ను తోసిపుచ్చిన ఏపీ హైకోర్టు
- బాలికపై అత్యాచారం జరిగిందంటూ చెవిరెడ్డి వ్యాఖ్యలు
- చెవిరెడ్డిపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు




పెన్ పవర్ డెస్క్: వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు షాకిచ్చిం ది. ఆయనపై నమోదైన పోక్సో కేసును కొట్టివేసేందుకు నిరాకరిస్తూ శుక్రవారం తీర్పు చెప్పింది. చెవిరెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ ను తోసిపుచ్చింది. గతంలో పద్నాలుగేళ్ల బాలికపై

వివరాలు 2లో..

## క్షమాపణలు చెప్పడంలో తప్పులేదు!

### తొక్కిసలాట ఘటనపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు

- క్షమాపణలు చెప్పినంత మాత్రాన చనిపోయిన వారు తిరిగి రారని వ్యాఖ్య
- ఎవరో ఏదో మాట్లాడారని స్పందించాల్సిన అవసరం లేదన్న బీఆర్ నాయుడు
- విచారణను త్వరగా పూర్తి చేయాలని సీఎంను కోరుతామన్న టీటీడీ ఛైర్మన్



పెన్ పవర్ డెస్క్: వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం టోకెన్ల జారీ వేళ జరిగిన తొక్కిసలాట ఘటనపై టీటీడీ ఛైర్మ న్ బీఆర్ నాయుడు మరోసారి స్పందించారు. తొక్కిసలాట ఘటనకు బాధ్యులైన వారిని ఉపేక్షించేది లేదన్నారు. ఈ ప్రమాదంపై క్షమాపణలు

వివరాలు 2లో..

## ఏపీ ప్రజలకు ప్రధాని మోదీ వెన్నుపోటు



- రాష్ట్ర ప్రజలను మోదీ దారుణంగా మోసం చేశారన్న షర్మిల
- విశాఖ పర్యటనలో విభజన హామీలపై ప్రధాని ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శ
- మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని వ్యాఖ్య
- మన దేశాన్ని రక్షించుకోవాలి అంటే కాంగ్రెస్ పార్టీ అవసరమన్న షర్మిల

పెన్ పవర్ డెస్క్:ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పోడిచారని అన్నారు. హెూదా ఇస్తామని మో సం చేశారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేసిన మోదీతో సీఎం చంద్రబాబుది సక్రమ సంబంధమైతే జగన్‌ది అక్రమ సంబంధమని షర్మిల విమర్శించారు. ఈ మేరకు ఏపీసీసీ చీఫ్ ట్వీట్ చేశారు. "ఏపీ ప్రజలను ప్రధాని మోదీ దారుణంగా వెన్నుపోటు పొడిచారు.

వివరాలు 2లో..

## హరీశ్ రావును 28వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దు

### పోలీసులకు హైకోర్టు ఆదేశాలు

- హరీశ్ రావుపై పంజాగుట్ట పీఎస్‌లో చక్రధర్ గౌడ్ ఫిర్యాదు
- కేసు నమోదు కావడంతో హైకోర్టులో హరీశ్ రావు క్వాష్ పిటిషన్
- హరీశ్ రావును 28వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దని మధ్యంతర ఆదేశాలు



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు తాత్కాలిక ఊరట లభించింది. పంజాగుట్ట పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టులో హరీశ్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను గతంలో విచారించిన న్యాయస్థానం... హరీశ్ రావును అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. ఈరోజు నేడు మరోసారి ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. కౌంటర్ దాఖలు చేయాలని ఫిర్యాదుదారు చక్రధర్ గౌడ్‌కు ఆదేశాలు జారీ చేసింది.

వివరాలు 2లో..

## మిల్క్ షేక్ తయారుచేసిన రాహుల్ గాంధీ..



పెన్ పవర్ డెస్క్:లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఓ రెస్టారెంట్ లో స్వయంగా మిల్క్ షేక్ తయారుచేసి కస్టమర్ కు అందించారు.

వివరాలు 2లో..

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# భోగి మంటలు తారు రోడ్ల పై వేయరాదు

**జీ.వీ.ఎం.సీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్**



**విశాఖ దక్షిణం,పెన్ పవర్,విశాఖపట్నం జనవరి 10** : నగరంలో ప్రజలు ఎంతో ఆనందంగా జరుపుకు నే పండుగలలో భోగి పండుగ ప్రత్యేకమని, దాన్ని నగర ప్రజలు తారు రోడ్లపై వేయరాదని జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జివిఎంసి నిధులతో నగర ప్రజల సౌకర్యార్థం వేసిన రోడ్లపై భోగిమంటలు వేయ దం ద్వారా రోడ్లపై తారు కరిగి రోడ్లపై గుంతలు ఏర్పడడం వలన నగర సుందరీకరణ కోల్పోవడ మే కాకుండా, జివిఎంసికి ఆర్థిక నష్టం వాటిల్లు తుందని, అందువలన రోడ్లపై భోగిమంటలు వేయకుండా మైదానం లేదా ఖాళీ ప్రదేశాలలో ప్రజలు భోగిమంటలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. భోగిమంటలు రోడ్లపై వేయడం వలన వాహనదారులకు అసౌకర్యం కలగడమే కాకుం డా ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశముం దన్నారు. భోగి మంటలు తారు రోడ్డుపై వేసే వారిపై జరిమానా విధించడమే కాకుండా చట్టప రమైన చర్యలు చేపడతామని కమిషనర్ హెచ్చ రించారు. భోగి మంటలు తారు రోడ్ల పైన, పా ర్కులలో ఏర్పాటు చేయకుండా ప్రజా ప్రతినిధు లు, పలు సంఘాల నాయకులు, నివాసిత సంక్షే మ సంఘాలు, ఎన్జీవోలు సహకరించి రోడ్లను పాడుచేయకుండా ఔత్సాహికులకు అవగాహన కల్పించాలని కమీషనర్ విజ్ఞప్తి చేశారు.

# సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న పేడాడ రమణి కుమారి








**ఎన్ఏడి, పెన్ పవర్, జనవరి 10 :** సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు మరియు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు. విశాఖ, మాధవధార ఈస్ట్ పార్క్ లో మహిళా వాల్కేర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గులు పోటీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీలో గెలిచిన మహిళలకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు మాధవి, వైస్ ప్రెసిడెంట్ వరలక్ష్మి, మాజీ అధ్యక్షురాలు శిరీష, సెక్రటరీ శేషుమని, జాయింట్ సెక్రటరీ రాధ, మహిళలు, చిన్న పిల్లలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన వంగల దాలి నాయుడు

**పార్టీ కండువా వేసి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షురాలు వై.యస్ షర్మిల**

**పాలకుల, అధికారుల, దురాగతాలను ఎండగట్టి, ప్రజా సమస్యలపై పోరాడి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు**





**కురుపాం/ పార్వతీపురం: పెన్ పవర్, జనవరి -10**: తెలుగుదేశం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన వంగల దాలినాయుడు శు క్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం విశాఖపట్నంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్చార్జ్ మాణిక్యం ఠాకూర్ ముఖ్య అతిథిగా జరిగిన జై బాపు... జై భీమ్... జై సంవిధాన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వంగల దాలి నాయుడుకు పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం అల్లూరి, పార్వతీపురం మన్యం డిసిసి శతక బుల్లిబాబు, పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిన మోహన్ రావు, ఏపీసిసి జనరల్ సెక్రటరీ, ఆదివాసి స్టేట్ అబ్జర్వర్ పాచిపెంట శాంతి కుమారి, సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గేదెల రామకృష్ణ, కురుపాం ఇంచార్జ్ అడ్డాకుల చిన్నారావు సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ షర్మిల మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడాలని, పాలకుల, అధికారుల దురాగతాలను ఎండగట్టాలని , బడుగు బలహీన వర్గాల పక్షాన పోరాడాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్వతీపురం నుండి వంగల దాలి నాయుడు పార్టీలోకి రావడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడి పందేల శిబిరం పై పోలీసుల దాడి



**ఆనందపురం, పెన్ పవర్, జనవరి 10:.**
శాఖ జిల్లా ఆనందపురం మండలం రామవరం లో కోడి పందేల శిబిరంపై టాస్క్ ఫోర్స్, ఆనందపురం పోలీసులు సంయుక్త దాడులు నిర్వహించారు. దాడులలో మాజీ ఎమ్మెల్యే , వైకాపా నాయకులు చింతలపూడి వెంకట రామయ్య తో పాటు మరో 28 మందిని అదుపులోకి తీసుకున్నారు. రామవరం గ్రామం లో నిర్మాణష్య ప్రాంతంలో కోడిపందాల శిబిరంపై శుక్రవారం ముందస్తు సమాచారంతో దాడులు నిర్వహించారు. వివరాలను నార్త్ జోన్ ఎసిపి ఎస్. అప్పలరాజు పాత్రికేయులు సమావేశంలో వెల్లడించారు. గాజువాక మాజీ ఎమ్మెల్యే,వైసీపీ నాయకులు చింతలపూడి.వెంకటరామయ్య తోపాటు మరికొంత ప్రముఖులు పట్టుబడ్డారన్నారు.
సుమారు రెండు లక్షలు నగదు,8 పందెం కోళ్ళను స్వాధీనం చేసుకోవడంతో పాటు 29 మంది వ్యక్తులను అదుపులో తీసుకున్నామన్నారు. పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ సీఐ భాస్కర్,ఆనందపురం సీఐ.సిహెచ్.వాసు నాయుడు సిబ్బంది కలిసి పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సంక్రాంతి పండుగ సందర్భంగా..



**అసాంఘిక కార్యకలాపాలు నిషేధం జిల్లా ఎస్పీ**

**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 10 :** సంక్రాంతి పండుగ సందర్భంగా అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా నిషేధమని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ తెలిపారు. సంక్రాంతి పండుగ సమయంలో కోడిపందేలు, పేకాట, మరియు ఇతర జూదక్రీడల నిర్వహణపై కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల జీవితాలకు, సమాజ శాంతికి భంగం కలిగించే ఇటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరికలు జారీ చేశారు. పండుగ సమయంలో కోడిపందేలు, పేకాట, మరియు ఇతర జూదక్రీడల నిర్వహణపై కఠిన హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల జీవితాలకు, సమాజ శాంతికి భంగం కలిగించే ఇటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరగుతుందని, కోడిపందేలు, పేకాట నిర్వహణ పూర్తిగా చట్టవిరుద్ధమని, ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయి అని తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కోడిపందేలు నిర్వహకులు, కోడి కత్తుల తయారీదారులు, మరియు పేకాట శిబిరాల నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేసి, నిఘా కొనసాగిస్తున్నామన్నారు. కోడిపందేలు నిర్వహణకు స్థలాలు, భూములు అందించిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది. పండుగ రోజుల్లో కోడిపందేలు మరియు పేకాట నిర్వహణ అడ్డుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటు, డ్రోన్ కెమెరాలు, సీక్రెట్ స్క్వాడ్ బృందాలతో 24/7 ప్రేత్యేక నిఘా, ప్రధాన గ్రామాలు, మండలాల్లో సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జూదక్రీడల కారణంగా ప్రజలు డబ్బు కోల్పోవడంతో కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నాయి. జూద వ్యసనాలు కుటుంబ సంబంధాలను దెబ్బతీయడం, ఆర్థిక సమస్యలు పెరగడం జరుగుతోంది. సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలి. కబడ్డీ మరియు గాలి పటాల ఆటల వంటి ఇతర సంప్రదాయ ఆటలను ప్రోత్సహించాలి. ఎవరైనా కోడిపందేలు లేదా పేకాట నిర్వహిస్తే వెంటనే డయల్ 100/112 కు కాల్ చేసి సమాచారం తెలియజేయాలని జిల్లా ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వ్యక్తిగత వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడును అని తెలియజేశారు. అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండాప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. మైనర్లు, యువత జూదక్రీడల్లో పాల్గొనడం వల్ల వారి భవిష్యత్తుపై చెడు ప్రభావం పడుతుంది. అందరూ సంక్రాంతి పండుగను సాంప్రదాయబద్ధంగా, కుటుంబంతో కలిసి జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

# మీ చేతగానితనాన్ని గత ప్రభుత్వంపై నెట్టేస్తారా!

**ఇదీ ప్రభుత్వ హత్యలే.**

**జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 10.**మీ చేతగానితనాన్ని గత ప్రభుత్వంపై నెట్టేస్తారా అని, ఇదీ ప్రభుత్వ హత్యాలే అని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో ఏం జరిగినా గత ప్రభుత్వ నిర్లక్ష్యమేనని అనడమే వారి చేతగానితనానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలైనా ఇప్పటివరకు పాలన మీద గాని వ్యవస్థల మీద గాని పట్టు లేకుండా ఎక్కడ ఏ తప్పిదం జరిగినా జగన్ మీద నెట్టేస్తూ కాలక్షేపం చేస్తున్నారని ఆమె ఆక్షేపించారు. తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శన టోకెన్ కేంద్రాల వద్ద జరిగిన ప్రమాదం దురదృష్టకరమని ఇది కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే జరిగిందని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో విశాఖ, అనకాపల్లి జిల్లాల నుంచి నలుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆమె తెలిపారు. నాలుగు లక్షల మంది వచ్చినా ఎటువంటి ఇబ్బంది కలగకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం వైకుంఠ ద్వార దర్శనం ద్వారా వెంకటేశ్వర స్వామి దర్శనానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇప్పుడు 2500 మందికే కనీస ఏర్పాట్లు చేయలేక పోయిందంటే ప్రభుత్వం వెంకన్న స్వామి వారి భక్తుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో మనం అర్థం చేసుకోవచ్చన్నారు. ఏకాదశి వస్తుందంటే స్వామివారిని దర్శించుకునేందుకు దేశవ్యాప్తంగా భారీ ఎత్తున భక్తులు వస్తారన్న విషయం ప్రభుత్వానికి తెలిసిన ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించేందో ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. ఏడు నెలలైనా ప్రభుత్వం వ్యవస్థలపై పట్టు సాధించలేని చేతగానితనంలో కూటమి ప్రభుత్వ నేతలు ఉన్నారన్నారు. కనీసం “మా ప్రాణాల పోతున్నాయి అంబులెన్స్ సదుపాయం కల్పించండి” అని తొక్కిసలాటకు గురైన భక్తులు ప్రాధేయపడిన అధికారులు స్పందించలేదని, ఇంతకంటే నిర్లక్ష్యానికి మరో సాక్ష్యం అవసరమా అని ఆమె ప్రశ్నించారు. భక్తులు వెళ్లి తమ వారు కనిపించలేదని ఒకసారి మైక్ లో అనౌన్స్ చేయండి అని ప్రాదేయపడిన ఏ మైకులు పనిచేయలేదని చెప్పిన సమాధానం చూస్తుంటే కన్నీళ్లు వస్తున్నాయన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో రజిని, శాంతి, నాయుడు బాబు, లావణ్యలు మృతి తనను ఎంతో కలిచి వేసిందని ఆమె అన్నారు. తొక్కిసలాట వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియో ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ఆటో నడుపుతూ చిన్న చిన్న పనులు చేసుకుంటూ కుటుంబానికి చేయూతగా ఉండే ఖండిపల్లి శాంతి కుటుంబంలో నింపిన ఈ విషాదం దురదృష్టకరమన్నారు. ఈరోజు ఆ కుటుంబానికి ఎవరు అండగా నిలుస్తారని సుభద్ర నిలదీశారు. 9, 13 సంవత్సరాల వయసు గల పిల్లలతో ఉండే లావణ్య మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఆ పిల్లలను ఏ ప్రభుత్వం ఆదుకుంటుందో సమాధానం చెప్పాలన్నారు. అనకాపల్లి జిల్లా పెద్ద బొడ్డేపల్లికి చెందిన బొడ్డేటి నాయుడు మరణం మరీ దారుణమని, భార్య కళ్లముందే భర్త ప్రాణాలు కోల్పోయారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. టోకెన్ కోసం వేచి చూసి గేటు తెరవగానే దంపతులిద్దరూ ఒకరి చేతిలో ఒకరు గట్టిగా పట్టుకుని లోపలికి ప్రవేశించే క్రమంలో తోపులాటలో పట్టు తప్పి చెరోవైపు విడిపోయారని ఈ క్రమంలో నాయుడు బాబును తొక్కుకుంటూ వెళ్లిపోవడంతో మృతి చెందారనిఈ ఘటన చాలా బాధాకరమన్నారు. ఇవి ప్రభుత్వ హత్యలుగానే భావించాలని సుభద్ర పేర్కొన్నారు. ఏం జరుగుతుందో ముందే తెలిసిన ఇంటెలిజెన్స్ నుంచి సమాచారం తెచ్చుకొని వాటిని నివారించకుండా ఇప్పటివరకు జరిగిన సంఘటనలు అన్నీ చూస్తే పర్యవేక్షణ లోపంతోనూ, చేతగాని తనంతోనూ జరిగాయన్నది స్పష్టంగా తెలుస్తుందన్నారు. విద్యుత్ చార్జీలు ఎందుకు పెంచారు అంటే గత ప్రభుత్వమే కారణమని, ప్రమాదాల జరుగుతున్న ఎందుకు అరికట్టలేకపోతున్నారంటే దానికి గత ప్రభుత్వమే కారణమని, ఈరోజు తిరుపతిలో జరిగిన ప్రమాదానికి కూడా గత ప్రభుత్వమే కారణమని చెబుతుండడం ఎంతవరకు సమంజసమన్నారు. జరిగిన ఘటనపై విచారణ జరిపి మరోసారి ఇటువంటి సంఘటన జరగకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన ప్రభుత్వం దీన్ని కూడా రాజకీయం చేయడం, జగన్ పై బురద చల్లడం ఎంతవరకు సమంజసమన్నారు. 4,000 మంది భక్తులు ఉండే కౌంటర్ కు కేవలం నలుగురే పోలీసులు ఉంటే ఆ భక్తులను ఎలా అదుపు చేయగలరో ప్రభుత్వమే చెప్పాలన్నారు. వైకుంఠ ద్వార దర్శనం కోసం ఉంచాల్సిన పోలీసులు అందరిని చంద్రబాబు నియోజకవర్గానికి బందోబస్తు పంపించడం వలన ఈ ప్రమాదం జరిగిందన్నారు. వై వి సుబ్బారెడ్డి టిటిడి చైర్మన్ గా ఉన్నప్పుడు తీసుకొచ్చిన పద్ధతినే ఈరోజు కూటమి ప్రభుత్వం అనుసరించిందని చెబుతున్నప్పుడు ఆరోజు జరగని ప్రమాదం ఈరోజు ఎందుకు జరిగిందో చెప్పాలన్నారు. ఆరోజు ఎటువంటి ప్రమాదం జరగకుండా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిందని, ఈరోజు దానిపట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని చెప్పారు. ప్రమాదం జరగడానికి కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆమె పునరుద్ఘాటించారు.



# వివిధ అభివృద్ధి పథకాలకి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవములు చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి .





**కురుపాం/ కొమరాడ , పెన్ పవర్, జనవరి -10,**కొమరాడ మండలం, చోళ్లపదం గ్రామంలో ఈ రోజు పల్లెపండుగ కార్యక్రమం లో భాగంగా చోళ్ళపదం, గుమడ, దేవుకోన, పాలెం గ్రామంలో సుమారు 400మీటర్లు, 15లక్షలు రూపాయలుతో నిర్మించిన సీసీ రహదారులును ప్రారంభించారు. కొమరాడ మండలం పుడేసులో ఎన్. ఆర్.ఈ. జి.ఎస్ నిధులు తో నిర్మించిన 16 గోశాలలు (సుమారు 20లక్షలు రూపాయలు తో )ప్రారంభించారు. పుడేసు పంచాయతీ లంజ నుండి గూనకల్లు వరకు సుమారు 2 కిలోమీటర్ల బిటి రహదారి 1.కోటి 80లక్షలు తో ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో శాసన సభ్యురాలు జగదీశ్వరి మాట్లాడుతూ గిరిజన ప్రాంత సమస్యలు పరిష్కారానికి ఈ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తూ, కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ,మండల కన్వీనర్ శేఖర్ పాత్రుడు, జనసేన ఇంచార్జ్ మల్లేష్, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ సుదర్శన్ రావు, నంగిరెడ్డి మధుసూదనరావు, శ్రీ పొట్నూరు వెంకట నాయుడు , దేవకోట వెంకట నాయుడు, జనసేన కన్వీనర్ శ్రీకర్, జనసేన నాయకులు అనంత్, గౌరి శంకర, ఉపేంద్ర, టీడీపీ నాయకులు క్రిష్ణబాబు, బిడ్డిక తమ్మయ్య, వప్పంగి రాఘవేంద్ర, హిమరక బలరాం, బొంగు భాను, బత్తిలి శ్రీను, మారిశెర్ల సత్యనారాయణ, అధికారి వేణు, పలువురు కూటమి నాయకులు, ఎంపీడీఓ మల్లికార్జున రావు , ఉపాధి హామీ, వెలుగు, పంచాయతీ రాజ్, శాఖ అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అడ్డగోలు నియామకాలు రద్దు చేయాలి.

గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్..



**కురుపాం/ పార్వతీపురం , పెన్ పవర్, జనవరి-10:**
ఉమ్మడి విజయనగరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో (పార్వతీపురం మన్యం జిల్లాకు సంబందించిన )జరిగిన అడ్డగోలు నియామకాలు రద్దు చేయాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు.
ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసారు.
ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ
వైద్య, ఆరోగ్య శాఖ లో తాత్కాలిక పద్ధతి లో మెడికల్ ఆఫీసర్, జిల్లా ప్రోగ్రాం కో ఆర్డినేటర్, సీనియర్ డి ఆర్ -టి బీ, టి బీ -హెచ్ ఐ వీ సూపర్ వైజర్, అకౌంటెంట్ ఐదు పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేసారన్నారు.
ఐతే
నియామకాల్లోఎటువంటి రిజర్వేషన్ పాటించలేదని అన్నారు.
ఇది ఎస్సీ, ఎస్టీ లకు జరిగిన అన్యాయం అన్నారు.
నియామక ప్రక్రియ లో పాటించాల్సిన నియమ, నిబంధనలు పాటించలేదని తెలిపారు.
ఈ నేపథ్యంలో తక్షణమే ఈ నియామకాలు రద్దు చేయాలని బాధ్యులైన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.
కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చి, రిజర్వేషన్ ఇచ్చి పారదర్శకంగా పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేసారు.

## త్వరలో తలుపులకు మరామ్మతులు చేసి సాగునీరు అందిస్తాం

● నీటి పారుదల ఉప విభాగం డిఈఈ డి.రవికుమార్

**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 10 :** కురుపాం మండలం గుమ్మిడిగెడ్డ ఆనకట్ట యొక్క గెడ్డ వైపు ఉన్న తలుపు(స్కవర్ స్లుయిస్ గేటు)ఆపరేట్ చేస్తుండగా ఊడిపోయిందని, వాటికి మరామ్మతులు చేసి త్వరలో సాగునీరు అందిస్తామని నీటి పారుదల ఉప విభాగం ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ డి.రవికుమార్ తెలిపారు. ఈ నెల 4వ తేదీన పత్రికల్లో వచ్చిన లికూలిన గుమ్మిడిగెడ్డ ఆనకట్ట తలుపు..వృధాగా గెడ్డలోకి పోతున్న నీరు వార్తలకు ఆయన పై విధంగా స్పందించారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కురుపాం మండలం గుమ్మిడిగెడ్డ ఆనకట్ట యొక్క తలుపు వూడిపోవడంతో నీరు వృధాగా గెడ్డలోకి కలిసిపోతుందని అన్నారు. ఈ విషయమై నీటిపారుదల ఉపవిభాగం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రానున్న 15 దినాలలో అంచనాలను పై అధికారులకు సమర్పించడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## రెవెన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారం...!

మారుమూల లో పంచాయితీలో ముగిసిన రెవెన్యూ సదస్సు



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 10:**మండలంలో అతి మారుమూల పంచాయతీ యు ఛీడిపాలెం గ్రామపంచాయతీలో శుక్రవారం అధికారులు రెవిన్యూ సదస్సు నిర్వహించారు రెవెన్యూఇన్స్పెక్టర్ రాజన్న దొర అధ్యక్షతన స్థానిక సర్పంచ్ దడాల రమేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి గారి పర్యవేక్షణలో ఈ సదస్సును నిర్వహించడం జరిగింది.
ఈ సదస్సులో దాదాపుగా 119 దరఖాస్తులు రావడం జరిగింది ఇందులో ముటేషన్ 31, ఎఫ్ లైన్ 3, ఆర్ వై ఎఫ్ ఆర్ బి66, డిస్ప్యూట్ 1 రీప్లేస్మెంట్ -3
వెబ్ ల్యాండ్ 14 అప్లికేషన్లు రావడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, స్థానిక సర్పంచ్ కూటమి నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ రెవెన్యూ సదస్సును లబ్ధిదారులందరూ సద్వినియోగపరచుకోవాలని తద్వారా అన్ని రకాల పథకాలకు అర్హులవుతారని తెలియజేయడం జరిగినది,
ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మరియు ఎంపీటీసీ, పిజ్జా కమిటీ వైస్ ప్రెసిడెంట్లు సెక్రెటరీలు , రెవెన్యూసదస్సు ప్రత్యేక అధికారి కుమారస్వామి రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజన్న దొర,కూటమి నాయకులు, అబ్బాయి రెడ్డి, వీఆర్వో సావిత్రి విలేజ్ సర్వర్ చిన్న బాబు అశ్విన్ శివరాజ్ కుమార్, సచివాలయ సిబ్బంది, అన్ని గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులతో సమస్యలు పరిష్కారం...!

మారుమూల లో పంచాయితీలో ముగిసిన రెవెన్యూ సదస్సు



**కొయ్యూరు, పెన్ పవర్ జనవరి 10:**మండలంలో అతి మారుమూల పంచాయతీ యు ఛీడిపాలెం గ్రామపంచాయతీలో శుక్రవారం అధికారులు రెవిన్యూ సదస్సు నిర్వహించారు రెవెన్యూఇన్స్పెక్టర్ రాజన్న దొర అధ్యక్షతన స్థానిక సర్పంచ్ దడాల రమేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు ప్రత్యేక అధికారి డిప్యూటీ తాసిల్దార్ కుమారస్వామి పర్యవేక్షణలో ఈ సదస్సును నిర్వహించారు.
ఈ సదస్సులో దాదాపుగా 119 దరఖాస్తులు రాగా ఇందులో ముటేషన్ 31, ఎఫ్ లైన్ 3, ఆర్ వై ఎఫ్ ఆర్ బి66, డిస్ప్యూట్ 1 రీప్లేస్మెంట్ -3
వెబ్ ల్యాండ్ 14 అప్లికేషన్లు వచ్చాయి.. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, స్థానిక సర్పంచ్ కూటమి నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ రెవెన్యూ సదస్సును లబ్ధిదారులందరూ సద్వినియోగపరచుకోవాలని తద్వారా అన్ని రకాల పథకాలకు అర్హులవుతారని తెలియజేయడం జరిగినది,
ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దడాల రమేష్, ఎంపీటీసీ, మాధవరావు, పీసా కమిటీ వైస్ ప్రెసిడెంట్లు సెక్రెటరీలు , రెవెన్యూసదస్సు ప్రత్యేక అధికారి కుమారస్వామి రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజన్న దొర,కూటమి నాయకులు, అబ్బాయి రెడ్డి, వీఆర్వో సావిత్రి విలేజ్ సర్వేయర్ చిన్న బాబు అశ్విన్ శివరాజ్ కుమార్, సచివాలయ సిబ్బంది, అన్ని గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి డిగ్రీ కళాశాలలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు



● తెలుగుదనం ఉట్టిపడేలా నిర్వహించిన పండగ



**చింతపల్లి పెన్ పవర్, జనవరి 10:**
చింతపల్లి డిగ్రీ కళాశాలకు డాక్టర్ విజయభారతి చింతపల్లి కళాశాలకు వచ్చిన అయిన రోజు నుండి కాలేజీలో ప్రతి ప్రోగ్రాం నాది అంటూ ముందుకి వచ్చిన డాక్టర్ విజయభారతి సంక్రాంతి సంబరాలు జరుపుకోవడం ఇదే మొదటి సారి మొదటిసారి అని విద్యార్థులుతెలుపుతున్నారు
విద్యార్థులు తెలుగుతనం ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించిఈ కార్యక్రమం పండుగ శోభను తీసుకువచ్చింది. భోగి మంటలు, గొబ్బెమ్మలు, హరిదాసు వేషాలతో విద్యార్థులు రంగురంగుల ముగ్గులతో కళాశాలను అలంకరణ చేశారు ఉపాధ్యాయులు చక్కని పంచకట్టుతో తెలుగుతనం ఉట్టిపడేలా సంక్రాంతి సంబరాలలో పాల్గొన్నారు
డాక్టర్ ఎం విజయ భారతి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు. వాలీబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది... రంగవల్లి పోటీలు నిర్వహించడం జరిగింది. వాలీబాల్ మొదటి బహుమతి కొత్తవలస 5000 రూపాయలు. రెండవ బహుమతి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మూడవ బహుమతి చింతపల్లి ప్రెస్ క్లబ్3000 రూపాయలు బహుమతిగా ఇవ్వడం అలాగే రంగవల్లులు పోటీల్లో బహుమతులు అందజేయడం జరిగింది. కార్యక్రమమునకు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శ్రీనివాస్ పాత్రుడు. డాక్టర్ రమణ.
కె లీలపావని. జి జగదీష్ బాబు.జగత్రాయి నాగేంద్రబాబు. కే. శివరాం కుమార్ అధ్యాపకులు పాల్గొన్నారు...










## ఆర్టీసీ బస్సులో సామాన్యునిలా ప్రయాణం చేసిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు







**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జనవరి 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గం శాసనసభ్యులు, అల్లూరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు శుక్రవారం పాడేరు నుండి విశాఖపట్నం వరకు ఒక సాధారణ వ్యక్తిలా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు.ప్రజా ప్రతినిధులు తమ సొంత వాహనం లేకపోతే వేరే వాహనం అద్దెకు తీసుకొని ప్రయాణిస్తారు. కానీ పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు ఒక సాధారణ వ్యక్తిలా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసి ప్రయాణికులందరికీ ఆశ్చర్యపరిచారు. ఇందులో భాగంగా పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఉన్న ప్రయాణికులతో ఆయన ముచ్చటించారు. ప్రయాణికులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆప్యాయంగా పలకరించి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు.

## పలు దేవాలయాల్లో ఘనంగా ఉత్తర ద్వారా దర్శనం



**పద్మనాభం.పెన్ పవర్, జనవరి 10 :**పద్మనాభం మండలంలోని పలు గ్రామాల నుండి భక్తులు ముక్కోటి ఏకాదశి పురసరించుకొని శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న కుంతీమాదస్వరం ఆలయంలో అనంత పద్మనా భ స్వామి వారిని ఒక్కరి ద్వారా దర్శన కార్యక్ర మాన్ని ఆలయము ఈ.వో నానాజీ బాబు ఆధ్వ ర్యంలో భక్తులకు ఆలయ పురహి తులు సీతా రామాంజనేయ స్వామి ఈ భక్తుల కు స్వామివా రి దర్శనాన్ని కల్పించారు ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు గోత్రనామాలు నిర్వహిం చారు ఈ సందర్భంగా సమీపంలో ఉన్న ఆల యాలు పుష్పగిరి గ్రామంలో ఉన్న వేణుగోపాల్ స్వామి ఆలయంలోనూ అలాగే షుగర్ ఫ్యాక్టరీ వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం లోనూ ఉత్తర ద్వారా దర్శనాన్ని ఏర్పాటు చేయడంతో మూడు దేవాలయాలకు భక్తులు పోటెత్తారు.

## విద్య వైద్యానికి ఆదివాసి ట్రస్ట్ మొదటి ప్రాధాన్యతను ఇస్తుంది

● గిరిజనాభివృద్ధి మా ధ్యేయం
● ఆదివాసి ట్రస్ట్ ఛైర్మన్ కె.బి పడాల్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 10:** గిరిజన ప్రాంతంలో విద్య వైద్యానికి ఆదివాసి ట్రస్ట్ మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కె.బి పడాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఆయన గూడెం కొత్త వీధి మండల విలేకరులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆదివాసి ట్రస్ట్ యొక్క ఉద్దేశాలను వివరించారు. రాష్ట్రంలో ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని గిరిజనులు వీటన్నిటిపై చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. గిరిజనులను చైతన్యవంతులను చేయటానికి ఆదివాసి ట్రస్ట్ కృషి చేస్తుందని, ట్రస్టు ద్వారా గిరిజన ప్రాంత బిడ్డల చదువు కొరకు సహాయం అందించడం జరుగుతుందని, అలాగే అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న గిరిజన బిడ్డలకు ఆదివాసి ట్రస్ట్ వైద్య సహాయం అందిస్తుందని ట్రస్ట్ వ్యవస్థాపకులు కె.బి పడాల్ తెలిపారు. విద్య వైద్యానికి ట్రస్టు మొదటి ప్రాధాన్యతను ఇస్తుందని వివరించారు. ఇప్పటికీ గిరిజన ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయని, సరైన మౌలిక సదుపాయాలు లేకా గిరిజన ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గిరిజన ప్రాంత అభివృద్ధికి మాకు తోచిన సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. నా ప్రాణం ఉన్నంతవరకు గిరిజనుల అభివృద్ధి కొరకు, వారి సంక్షేమం కొరకు కృషి చేస్తానని కేబీ పడాల్ మీడియాకు తెలిపారు.

# హరి నామస్మరణతో మారుమ్రోగిన ఆలయాలు





**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 10)** :ముక్కోటి ఏకాదశి సందర్భంగా వైష్ణవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో తెల్లవారుజామున నాలుగు గంటలకు స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. ఈ సేవలో పాల్గొనేందుకు తెల్లవారుజాము నుండే భక్తులు బారులు తీరారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త తాటికొండ బ్రహ్మ లింగస్వామి మరియు దేవాదాయ శాఖ అధికారులు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు ఉత్తర ద్వారా దర్శనాన్ని కలిగించారు. ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు విశేషంగా తరలివచ్చారు. తిరుపతి దుర్ఘటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా టౌన్ సిఐ గోవిందరావు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారిని వెన్నతో ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సంవత్సరం దేవాదాయశాఖ వారు స్వామివారి అంతరాలయ దర్శనానికి వంద రూపాయలు టికెట్ తో అనుమతించారు. స్వామివారికి దర్శనానికి తరలివచ్చిన భక్తులకు మంచినీరు, తీర్థప్రసాదాలు దేవాలయ శాఖ వారు అందజేశారు.

**శ్రీరమా సమేత సత్యనారాయణ స్వామి వారి ఆలయంలోనూ పల్లకి సేవ**

ఉత్తర వాహిని నదీ తీరాన వేంచేసి ఉన్న శ్రీరమా సమేత సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా పల్లకి సేవ నిర్వహించారు. ఉదయం 6 గంటలకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. ఆలయం చుట్టూ 12 ప్రదక్షిణలు చేసిన అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆరు రకాల హారతులతో విశేష పూజలు నిర్వహించారు. ఈ పూజలలో ఆలయ ధర్మకర్త శెట్టి బ్రహ్మలింగస్వామి, పట్టణ ప్రముఖులు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ పర్వదినాన శ్రీ రమా సమేత సత్యనారాయణ స్వామి వారి అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రత్యేక పూజలు అనంతరం ఉత్తర ద్వారా దర్శనం అనుమతించారు. స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి భక్తులు తరించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పి.వి.బి. రామం మాట్లాడుతూ అన్నవరం దేవస్థానం బలిఘట్టం ఆలయాన్ని దత్తత తీసుకున్న తర్వాత దూపదీప నైవేద్యాలు, నిత్య పూజా కార్యక్రమాలు విశేషంగా జరుగుతున్నాయని అన్నారు. అయితే ప్రస్తుతం ఆలయం నిర్మాణ దశలో ఉన్నందున ఆలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని కోరారు.

## పండుగలకు ఊర్లు వెళ్ళే వారు జాగ్రత్తలు తీసుకోవాలి -సిఐ జి.గోవిందరావు



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 10)** :సంక్రాతి పండుగకు ఉరికి వెళ్తున్నవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నర్సీపట్నం సిఐ గోవిందరావు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక సీఐ మాట్లాడుతూ సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ఊరికి వెళ్లాల్సి వస్తే వారు విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు,బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని అన్నారు. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలన్నారు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదని, అవి తమతో పాటే తీసుకెళ్లాలని, సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం ఏర్పాటు చేసుకోవలన్నారు. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలని. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వమని తెలిపారు. వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం అని అన్నారు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలని ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిదన్నారు. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్, సెక్యూరిటీ గార్డ్, సర్వెంట్ గా నియమించుకోవాలని మీ ఇంట్లో %జజ% కెమారాలు పెట్టినట్లు అయితే దాని ద్వారా ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని పరిసర ప్రాంతాలను లైవ్ లో ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు అన్నారు. ఊరికి వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలన్నారు. ఎట్టి పరిస్థితులలో సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టవద్దు అన్నారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, డయల్ 100 కి సమాచారం అందించాలి అని సిఐ గోవిందరావు అన్నారు.

## బొంతువలస ఘాటీ లో ఆటో బోల్తా- ఏడుగురికి గాయాలు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 10:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీలోని బొంతువలస ఘాటి వద్ద మళ్లీ ఆటో ప్రమాదం సంభవించింది. డిసెంబర్ 31 వ తేదీన ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడి ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైన విషయాన్ని మరవకముందే పది రోజుల వ్యవధిలోనే శుక్రవారం మళ్లీ బొంతువలస ఘాటీలో ఆటో బోల్తా పడి ఏడుగురికి గాయాలు కావటం విస్మయానికి గురిచేస్తుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలానికి చెందిన నల్లబెల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు ఆటోలో బూదరాల వైపు వెళుతూ ఆటో అదుపుతప్పి బోల్తా పడిందని స్థానికులు తెలిపారు. జి మోహన్ రావు(25), జి అప్పారావు(29), జి. నాగేశ్వరరావు(31),సింధరి సంజీవరావు(28),జి. రాజుబాబు(26)లకు గాయాలు అయ్యాయి. స్థానికులు ఫోన్ చేయటంతో పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల బైక్ అంబులెన్స్ రైడర్ జోరంగి గాంధీ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన సంజీవరావుకు పెదవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. గాయపడిన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందించారు. తరచుగా బొంతువలస ఘాటీలో రోడ్డు ప్రమాదాలు సంభవిస్తూ ఉండటంతో ఈ మార్గంలో ప్రయాణించడానికి ప్రయాణికులు హడలిపోతున్నారు.





## ఉద్యోగాలు పేరిట మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి

ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ.




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 10.** ఉద్యోగాలు పేరిట మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముంచంగిపుట్టు ఎస్సై జే రామకృష్ణ తెలిపారు. మండలంలో గల జోలపుట్టు పంచాయతి, జప్పారు గ్రామంలో శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ.. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసే వ్యక్తుల పట్ల, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంజాయి, సారాయి వంటి చెడు వ్యసనాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. గ్రామాల్లో ఉన్న యువతను తల్లిదండ్రులు, గ్రామస్తులు ఉద్యోగాల వైపు నడిపించాలని, సన్మార్గంలో నడిపించడానికి ప్రయత్నం చేయాలని గ్రామస్తులను తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన స్నేహానికి చిహ్నం



● బి.హెచ్. పీ వీ హార్ట్ ఫుల్ ఓల్డ్ అండ్ న్యూ ఫ్రెండ్స్



**గాజువాక పెన్ పవర్, జనవరి 10:** బి.హెచ్. పీ.వీ హార్ట్ ఫుల్ ఫ్రెండ్స్ యొక్క హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

బి.హెచ్. పీ. వీ కంపెనీ లో పనిచేసిన ఉద్యోగుల పిల్లలు తాము ఆడుకున్న స్కూలు గ్రౌండ్స్ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ,40 సంవత్సరాల తర్వాత వివిధ రంగాలలో నిష్ణాత్తులైనప్పటికీ తమ స్నేహానికి గుర్తుగా అద్భుతమైన క్రికెట్ టోర్నమెంట్ కి శ్రీకారం చుట్టారు. ఇందులో 8 టీమ్స్ పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ కి ఎంతోమంది స్పాన్సర్ అందించి ఈ విజయానికి సహకరించిన డ్యాన్స్ మాస్టర్ రమేష్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ టోర్నమెంట్ కి సహకరించిన బి.హెచ్. ఈ. ఎల్ యూనియన్ ప్రతినిధులకు అలాగే ముఖ్య అతిథిగా విచ్చేసిన 69 వ వార్డ్ కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలియజేశారు. భవిషత్తు లో సంస్థ చేయబోయే కార్యక్రమానికి అయినా తమ వంతు సహకారం అందిస్తానని సభా ముఖంగా తెలియజేశారు.

,మా క్రీడా కారులందరికి ఎంతో స్ఫూర్తినిచ్చింది. ఈ స్ఫూర్తి తో మరెన్నో కార్యక్రమాలకు రూప కల్పన చేయబోతున్నాం. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించటానికి అహర్నిశలు శ్రమించిన కమిటీ : హానరబుల్ ప్రెసిడెంట్:ములక నాని బాబు, రాము - ప్రెసిడెంట్ రవి - సెక్రటరీకృష్ణ - ట్రెజరర్ కుమార్ - వైస్ ప్రెసిడెంట్ పసుపులేటి శ్రీనివాస్( వైస్ ప్రెసిడెంట్) శేఖర్,పాండురంగ రవి,ప్రశాంత్,సుబేదార్ ములక ప్రసాద్ బాబు సాధు తదితరులు పాల్గొన్నారు

## కుంతి మాధవ స్వామి ఆలయంలో సంక్రాంతి సంబరాలు





**పద్మనాభం.పెన్ పవర్, జనవరి 10** :మండల కేంద్రమైన పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న శ్రీ అనంతపద్మనాభ స్వామి ఆలయ ప్రాంగణ పరిధిలో ఉన్న కుంతీ మాధవస్వామి ఆలయంలో శుక్రవారం ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆనందపురం మండలం గుడిలోవలో ఉన్న శ్రీ సరస్వతి విద్యా విహార్ పాఠశాల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులచే 13 రకాల అంశాలను స్టాల్ స్టాల్ గా ఏర్పాటు చేసి చూపార్లకు ఎంతో కనువిందు చేశారు అయితే ఈ కార్యక్రమం పద్మనాభం మండల పరిషత్ అధ్యక్షులు కే రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలకు కళ్ళకు కట్టినట్టు విద్యార్థులు స్టాల్స్ లో వారి వారి ప్రదర్శనలు చూపించారు. ఈ సందర్భంగా భోగి మంటను వేశారు. ఈ కార్యక్రమంలో ఆలయం ఈవో ఎస్ నానాజీ బాబు. ఎంపీడీవో విజయ్ కుమార్ పద్మనాభం ఎంపీటీసీ లక్ష్మీ నాయుడు. బిహెచ్ పురం ఎంపీటీసీ సావిత్రి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ రెవెన్యూ సదస్సులకు 827 దరఖాస్తులు

ప్రజాశక్తి పద్మనాభం. మండలంలోని 22 గ్రామ పంచాయతీలు పరిధిలో 25 రెవెన్యూ గ్రామాల్లో 21 రెవెన్యూ గ్రామాల్లో గ్రామ రెవెన్యూ సదస్సు లు జనవరి 8వ తేదీ వరకు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో వచ్చిన వివిధ సమస్యలపై 827 దరఖాస్తులు వచ్చినట్లు డిప్యూటీ తాసిల్దా ర్ చంద్రశేఖర్ శుక్రవారం తెలిపారు.

## ఏకలవ్య స్కూల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తికావాలి-ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ





**కురుపాం,పెన్ పవర్, జనవరి 10**: కురుపాం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఐటీడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. ఏకలవ్య మోడల్ స్కూల్ నిర్మాణ పనులను శుక్రవారం పీఓ పరిశీలించారు. పనులలో ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన జరగాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్దేశిత సమయానికి ముందే పూర్తికావాలని సూచించారు. ఈ పర్యటనలో ప్రాజెక్ట్ అధికారితో పాటు డి.డి. ట్రైబల్ వెల్ఫేర్, డి.ఇ.ఇ. భద్రగిరి, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపల్ మరియు ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

## జివియంసి 88వార్డు లోప్రజా ఆరోగ్య కార్మికుల సన్మాన కార్యక్రమం









**గాజువాక :పెన్ పవర్, జనవరి 10:** మహా విశాఖ నగరపాలక సంస్థ 88వార్డ్ 60 ఏళ్ల వయసు పూర్తిచేసుకుని ప్రజా ఆరోగ్య విభాగంలో సేవలు ముగించిన కార్మికులను ఘనంగా సన్మానించారు.రిటైర్ అయిన కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పిస్తూ, వారి అహర్నిశలు సేవలకు కృతజ్ఞతలు తెలిపారు.

వార్డు కార్పొరేటర్ మోలి ముత్యాలు, వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ అనిల్, మరియు వార్డు శానిటేషన్ సెక్రటరీలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు, రేపు సంక్రాంతి సంబరాలు



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్,జనవరి 10 :**
జిల్లాలో సంక్రాంతి సంబరాలను ఈ నెల 11, 12 తేదీల్లో పార్వతీపురంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. సంక్రాంతి సంబరాలు నిర్వహణపట్ల శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరుగుతోందని ఆయన చెప్పారు. ప్రజలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.
సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గులు, ఆటలు, గాలి పటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు
సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గులు, ఆటలు, గాలి పటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు శని ఆదివారాల్లో నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ చెప్పారు. శనివారం ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు ప్రారంభం అవుతాయని, 11 గంటలకు గాలిపటాల పోటీలు, మధ్యాహ్నం 4 గంటల నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విద్యార్థులు, స్థానిక కళాకారులతో జానపద, శాస్త్రీయ నృత్యాలు, వివిధ శాఖల ప్రదర్శనలు ఉంటాయని చెప్పారు.
12వ తేదీ, ఆదివారం వివిధ శాఖల ప్రదర్శనలు, చాయా చిత్ర ప్రదర్శన, చిన్నారులు క్రీడలు, ఆహార ప్రదర్శన శాలలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు.
ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాలు పోస్టర్ ను విడుదల చేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి టి కనకదుర్గ, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, విద్యా శాఖ ఎడి ఎం.ఇ రమా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ మారథాన్ విజయవంతం చేయండి






**ములగాడ,పెన్ పవర్, జనవరి 10.** :శ్రీ స్వామి వివేకానంద 163 వ జయంతి పురస్కరించుకొని జనవరి 12 తారీకు ఆదివారం ఉద యం 5:30 గంటలకు శ్రీ స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా గా జువాక డిపో ఆంజనే యస్వామి గుడి పక్కన ఉన్న శ్రీ స్వామి విగ్రహం వద్దనుండి యూత్ మారథాన్ కార్యక్ర మం పొలి మేర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది, ఈ యొక్క రన్ స్వామి వివేకానంద దగ్గర నుండి మల్కాపురం ఆంజనే య స్వామి విగ్రహం వరకు అక్కడ నుండి తిరిగి గాజువాక డిపో వరకు ఐదు కిలోమీటర్లు రన్ నిర్వహించ బడుతుంది కావున ఈ యొక్క కా ర్యక్రమంలో యువతీ యువకులు పాల్గొని యూ త్ రన్ విజయం చేయాలని కోరుతున్నాం.
ఈ కార్యక్రమము లో ములకలపల్లి ప్రకాష్, తే ప్పల్ సతీష్, అనిల్ కుమార్ అనిల్ కుమార్, గుత్తుల సతీష్, పొలిమేర వంశి,స్వామి వివే కానంద ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు

## మల్లయ్య సేవలు సీపీఐ పార్టీకి మరువలేనివి...!



**కొయ్యూరు,పెన్ పవర్ జనవరి 10:**సీపీఐ పార్టీ నాయకుడు దివంగత బన్నీన మల్లయ్య సీపీఐ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి అల్లూరి, అనకాపల్లి సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శులు బాలేపల్లి వెంకటరమణ, పొట్టిక సత్యనారాయణ లు అన్నారు. మండలంలోని అంతాడ లో సీపీఐ నాయకుడు బన్నిన మల్లయ్య 18 వ వర్ధంతి నిర్వహించారు. మండలంలో మారుమూల గ్రామాలతో సైతం పార్టీ అభివృద్ధికి ఏనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మేకా సత్యనారాయణ, వియ్యపు నానాజీ , స్థానిక సర్పంచ్ సుర్ల చంద్రరావు, బీజేపీ నాయకులు రిముల చంద్రరావు, పలు గ్రామాల సీపీఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా సంక్రాంతి సంబరాలు





### ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం

**గాజువాక పెన్ పవర్, జనవరి 10:** మహా విశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డ్ పరిధిలో జిల్లా ప్రాథమిక పాఠశాల మరియు డాలి ప్లే స్కూల్లో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి 87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలతో కుస్తీపట్టే విద్యార్థులకు పండుగా విశిష్టతను ఆవిష్కరించిన విధంగా సాంప్రదాయ దుస్తులు ధరించి, భోగి పళ్ళు వేసి సంక్రాంతి పాటలకు చిట్టి పొట్టి స్టెప్పులు వేసి సందడి చేసారు. ఆడపిల్లలకు ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సాంప్రదాయాన్ని మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు మర్చిపోకుండా పిల్లలకు విద్యావంతులను చేస్తూ ఇంత మంచి కార్యక్రమంలో నన్ను భాగస్వామి చేసిన స్కూల్ యాజమాన్యం వారికి ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ చైర్మన్ విజయరామరాజు, జిల్లా కార్యదర్శి కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, సీనియర్ నాయకులు శిరసపల్లి బాబురావు, జాన్ రమేష్, పాల్, స్కూల్ యాజమాన్యం వారు, పిల్లలు, ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి రూ.10,000 ఆర్థిక సాయం

**ఓ పేదవాడికి అండగా నిలబడిన వాసుపల్లి గణేష్ కుమార్ దాతృత్వం**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 10 :**అడగనదే అమ్మ అయినా అన్నం పెట్టదు.. అటువంటిది తనని నమ్మిన నియోజకవర్గ ప్రజలకు కష్టనష్టాలలో తోడుంటూ ఆదుకుంటు న్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఓ పేదవాడు బాధలు విని తక్షణమే రూ.10,000 లు అందజేసి ఓదార్పునిచ్చారు. శుక్రవారం 104 కార్యాలయం వద్దకు 42 వార్డుకు చెందిన కొండ వలస మురళీమోహన్ తన పడుతున్న ఆర్థిక కష్టాలను వాసుపల్లి ముందు మొరపెట్టుకున్నా డు. అప్పుల బాధలు ఎక్కువై. ఇంటి అద్దె కూడా చెల్లించుకోలేని పరిస్థితి వచ్చిందని తన బాధను వెల్లబుచ్చుకున్నాడు. ఆయన కష్టాలును ఓపిక గా విన్న దక్షిణ నియోజకవర్గ వై.సి.పి సమన్వ యకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమా ర్ తాను అందిస్తున్న సేవలో భాగంగా సొంత నగదును రూ.10,000 ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ పేద లు బాధలు పట్టిన కూటమి ప్రభుత్వంలో చాలా అన్యాయాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పథకాలు సంక్షేమం అందగా పేద ప్రజలు ఆకలితో అలమటిస్తున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న తిరుపతి ఘట నలో స్వామివారి దర్శనానికి కూడా నోచుకోని పేదవాళ్ళు తొక్కిసలాటలో చనిపోవడం ఎప్పు డు జరగలేదన్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోవడమే కాకుండా, కుటుంబం పండుగ సమయంలో పూర్తిగా చీకటమయంలోకి వెళ్ళి పోయారన్నారు. కూటమి ప్రభుత్వం చేతకాని తనంతో ఇటువంటి ఘటనలు జరుగుతున్నా యని దుయ్యబట్టారు. నిజాయితీతో కూడిన సంక్షేమ పాలన అంటే తమ అధినేత జగన్ అన్నను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. జగనన్నతోనే మళ్లీ ప్రజలకు మంచి రోజులు వస్తాయని వాసుపల్లి గణేష్ కుమార్ తెలియజే శారు.

## ఇందిరాగాంధీ కాలనీ మురికి వాడను పరిశీలిం చిన జీ.వీ.ఎం.సీ కమిషనర్.





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జనవరి 10** : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ జోన్ -5 లో గల శ్రీ కన్య థియేటర్ సమీపంలో గల ఇంది రా గాంధీ కాలనీ మురికివాడ ప్రాంతంలో నివా సితులకు అవసరమగు మౌలిక వసతులను కల్పించాలని జీవీఎంసీ అధికారులకు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశించా రు. శుక్రవారం ఆయన 42 వార్డు కార్పొరేటర్ ఆళ్ళ లీలావతి, జి వి ఎం సి అధికారులతో కల సి ఇందిరా గాంధీ కాలనీ మురికివాడ నివాసిత ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ పరిశీలనలో కమి షనర్ ముందుగా ఇందిరా గాంధీ కాలనీ మురికి వాడ ప్రాంతంలో నివాసముంటున్న 76 ఇళ్ల కు టుంబాలను పరిశీలించి ,నివాసితులతో మాట్లా డుతూ వారి వివరాలను అడిగి తెలుసుకున్నా రు. తవిటమ్మ అనేవృద్ధురాలు అక్కడే నివాసి తురాలుగా 50 సంవత్సరాలుగా కుటుంబంతో నివసిస్తున్నామని ,ఈ ప్రాంతంలో ఉన్న అందరి కీ ఇళ్ల పట్టాలు అందించమని, వీధిలైట్లు వెలగ క , కొన్ని మౌలిక సదుపాయాలు లేనందున నివాసితులు ఇబ్బంది పడుతున్నామని వివరి స్తూ ఆయా సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ను కోరారు. సుమారు 20 ఇళ్లకు వర్షాలు కారణంగా ప్రమాదాలు జరుగుతాయని కరెంటు సదుపాయాన్ని ఈ.పీ.డీ.సీ.ఎల్. కల్పిం చలేనందున చీకట్లోనే నివసిస్తున్నారని కొంత మంది నివాసితులు కమిషనర్కు తెలిపారు. కొన్ని సంవత్సరాలుగా ఇందిరా గాంధీ కాలనీ మురికివాడలో 76 కుటుంబాలు నగరంలో కూలి పనులు చేసుకుంటూ నివసిస్తున్నాయని వారికి జీవీఎంసీ నుండి ఇళ్లపట్టాలను మంజూ రు చేయమని కోరుతూ మురికివాడ నివాసుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షురాలు ఎం.లక్ష్మి కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు. అనంతరం మురికి వాడ ప్రాంతాన్ని పరిశీలించిన కమిషనర్ వీధిలై ట్లను వెంటనే వెలిగేలా, అలాగే అవసరమగు మౌలిక సదుపాయాలు కల్పించే చర్యలు వెంట నే చేపట్టాలని కార్యనిర్వాహక ఇంజనీర్లు తారా ప్రసన్న, మురళీకృష్ణ లకు, అలాగే ఆ ప్రాంతం యొక్క పూర్తి వివరాలను, నివాసితుల వివరాల ను వెంటనే సమర్పించాలని ఏసిపి శాస్త్రి కు, డిసిఆర్ ఎస్.శ్రీనివాస్ లకు కమిషనర్ ఆదేశిం చారు. ఇళ్ల పట్టాల మంజూరుకు సంబంధించి ఇందిరాగాంధీ కాలనీ మురికివాడ ప్రాంతం యొ క్క పూర్తి వివరాలపై అధికారులతో, సంబం ధిత కార్పొరేటర్ , సంఘ నాయకులతో కూలంకుశం గా చర్చించి సమస్య పరిష్కార మార్గానికి త్వర లోనే చర్యలు చేపడతానని కమిషనర్ నివాసి తులకు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ బి.రాము, సహాయ వైద్యాధికారి డాక్టర్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి విద్య ఫౌండేషన్ - నిరుద్యోగ యువతకు ఆశ దీపం

- ఆదివాసి విద్య ఫౌండేషన్ స్థాపించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కటింగ్.
- ఆదివాసి విద్య ఫౌండేషన్ ను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి
- ముంచంగిపుట్టు ఎస్సై జే రామకృష్ణ.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జనవరి 10.**గిరిజన యువతీ యువకులు పోటీ పరీక్షల్లో రాణించి ఉద్యోగంలో స్థిరపడాలని మంచి ఉద్దేశంతో ఆదివాసి విద్య ఫౌండేషన్ స్థాపించబడిందని, నిరుద్యోగులకు ఫౌండేషన్ ఆశ దీపంగా ఉందనీ స్థానిక ఎస్సై జే రామకృష్ణ అన్నారు. అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఆదివాసి విద్యా ఫౌండేషన్ స్థాపించి నాలుగేళ్లు పూర్తి చేసుకొని ఐదవ సంవత్సరంలో అడుగుపెట్టిన శుభ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కళ్యాణ మండపంలో శుక్రవారం స్థానిక ఎస్సై చేతుల మీదుగా కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ.. జనవరి 10 - 2020వ సంవత్సరంలో అప్పటి ఎస్సై ప్రసాదరావు, ఉపాధ్యాయులు, గంపరాయి కృష్ణమూర్తి భజంగి బాబురావు, ముక్కి రామకృష్ణ, స్థానిక ఉపాధ్యాయ బృందంతో ఆదివాసి విద్యా ఫౌండేషన్ ను స్థాపించారని ఆయన తెలిపారు. గిరిజన యువతి, యువకులకు, పోటీ పరీక్షల్లో రాణించి ఉద్యోగాల్లో స్థిరపడి మంచి భవిష్యత్తు పొందాలని లక్ష్యంతో మండల కేంద్రంలో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కోచింగ్ సెంటర్ కు ముంచింగిపుట్టు మండలంతో పాటు పెదబయలు, తదితర మండలాల నిరుద్యోగ యువత టెట్, డీఎస్సీ తదితర పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు. మండల కేంద్రంలో వందలాది మంది ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, వర్తక వ్యాపారులు, మండల స్థాయి అధికారులు, పాత్రికేయ మిత్రులు, యువకుల ఆర్థిక సహాయ సహకారాలతో గత నాలుగేళ్లుగా ఆదివాసి విద్యా ఫౌండేషన్ ద్వారా అనేకమంది నిరుద్యోగులకు ఉచితంగా పోటీ పరీక్షలకు శిక్షణ అందించడం గొప్ప విశేషం అన్నారు. పెద్దలు స్థాపించిన ఈ ఆదివాసి ఫౌండేషన్ మరల ప్రారంభించామని వచ్చేనెల జరగబోయే ఎస్ఎస్జి డి కానిస్టేబుల్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్సై జె రామకృష్ణ తెలిపారు. ఆదివాసి విద్య ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎన్నో ఒడిదుడుకులు ఉన్నప్పటికీ పేద విద్యార్థులకు పోటీ పరీక్షల్లో ఉచిత శిక్షణ ఇవ్వాలని దృఢ సంకల్పంతో అనేకమంది నిరుద్యోగ యువతీ యువకులకు ఈ ఫౌండేషన్ ద్వారా శిక్షణ తరగతులు నిర్వహించామని పౌండేషన్ స్థాపకులు పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు, దాసు రామారావు, జగదీశ్వరరావు, కోచింగ్ తీసుకుంటున్న యువతి, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## శాంతి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన గండి బాబ్జి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 10** :తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టికెట్ల కోసం జరిగి న తొక్కిసలాటలో మృతి చెందిన కంచరపాలెం ఇందిరానగర్ చెందిన శాంతి భౌతిక కాయానికి శుక్రవారం రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇంకేంటి బాబ్జి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశా రు . కూటమి ప్రభుత్వం మీకు అండగా నిలబ డుతుందని చెప్పారు .

# సామాజిక మాధ్యమ ప్రభావితులు ప్లాస్టిక్ నిషేధానికి సహకరించండి.



జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ ఆర్. సోమన్నా రాయణ

**విశాఖ దక్షిణం,పెన్ పవర్,విశాఖపట్నం జనవరి 10 :** నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులు వినియోగించరాదని, జనవరి 1 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిషేధించి నందున , ప్రత్యామ్నాయ వస్తువులను అంద రూ వినియోగించాలని, ఆ దిశగా సామాజిక మాధ్యమ ప్రభావితులు ( సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ ) సామాజిక బాధ్యతతో సోష ల్ మీడియా ద్వారా ప్రజలకు, వ్యాపారుల కు విస్తృత అవగాహన కల్పించాలని జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ ఆర్.సోమన్నారాయణ కోరారు. శుక్రవారం ఆయన జీ.వీ.ఎం.సీ ప్రధాన కార్యాలయంలో తన చాంబర్లో జీ.వీ.ఎం.సీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్. ఇ.ఎన్.వి.నరేష్ కుమార్ తో కలిసి సోషల్ మీడియా ఇన్ఫ్లుయె న్సర్స్ తో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ పరిధిలో జనవరి 1వ తేదీ నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించ డమైనదని, అందులో భాగంగా సోషల్ మీడి యా ద్వారా ప్రజలకు విస్తృత అవగాహన క ల్పించాలన్నారు. నగరంలో సింగిల్ యూజ్ ప్లా స్టిక్ నకు బదులుగా ప్రత్యామ్నాయమైన, పర్యా వరణహితమైన వస్తువులు విరివిగా అందుబా టులో ఉన్నాయన్నారు.ప్రతి దుకాణదారునికి ప్లాస్టిక్ నకు బదులు ప్రత్యామ్నాయ వస్తువులు అమ్మకాలు జరిపే వ్యాపారుల ఫోన్ నెంబర్లు ఇప్పటికే అందించామని తెలిపారు. ఉదాహరణ కు ప్రస్తుతం వినియోగిస్తున్న టీ కప్పులు కూడా కాగితం కప్పులు వలే కనిపిస్తున్నప్పటికీ అందు లో కూడా ప్లాస్టిక్ పొర ఉంటుందని ప్రాక్టికల్ గా అదనపు కమిషనర్ వారికి ప్రదర్శించి వివరించా రు. అందువలన ఒకసారికి వినియోగించి పార వేసే ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా స్టీలు,గా జు,పింగాణి, పేపర్, వస్త్ర ,నార తదితర ప్రత్యా మ్నాయమైన వస్తువులను వినియోగించేలా సోషల్ మీడియాలో ప్రచారం కల్పించాలని కోరా రు. అలాగే ప్రజలలో అవగాహన, సమాచారం కొరకు సోషల్ మీడియా ప్రభావితులతో కలిపి ఒక వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేస్తామని ,ఏ ప్రాంతంలోనైనా ప్లాస్టిక్ వస్తువులు వినియోగిస్తు న్న దుకాణాదారుల వీడియో లేదా ఫొటోలను గ్రూపుల్లో పెట్టినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు.తద్వారా నగ రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల విని యోగం పూర్తిగా నిర్మూలన జరుగుతుందన్నా రు. నిషేధిత ప్లాస్టిక్ పై విస్తృత ప్రచారం చేపట్టేం దుకు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ సహ కారం జీ.వీ.ఎం.సీ.కి అవసరమని వారికి తెలిపా రు.

# కోడిపందెం శిబిరంపై పోలీసుల దాడి





**విశాఖ క్రైమ్ బ్యూరో పెన్ పవర్ జనవరి 10 :**విశాఖపట్నం జిల్లా ఆనందపురం మండలం రామవరంలో నిర్వహిస్తున్న కోడిపందెం శిబిరం పై శుక్రవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్య సహా పలు మందిని పోలీసులు అదుపులోకి తీసు కున్నారు.పోలీసులు 8 కోళ్ళు, 20 కోడి కత్తులు, రూ. 2 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నా రు. కోడిపందెం నిర్వహణకు సంబంధించి పలు వురి పాత్రపై విచారణ కొనసాగుతోంది,29 మం ది పందెం రాయళ్ళనీ అదుపులో తీసుకు న్న పోలీసులు,సాధార ణంగా సంక్రాంతి పండుగ సమీపిస్తున్న సమ యంలో ఈ తరహా కార్యక లాపాలు విపరీతంగా జరుగుతుండగా, పోలీ సులు చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. ప్రజల నుండి ఈ అక్రమ కార్యకలాపాలపై సమా చారం అందిస్తే తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. పట్టుబడిన వ్యక్తులు మరియు స్వాధీనం చేసు కున్న వస్తువుల వివరాలను తదుపరి విచారణ లో వెల్లడిస్తామని అధికారులు పేర్కొన్నారు.

## తిరుమల వెంకటేశ్వరున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే నెహ్రూ కుటుంబం



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 10:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల శ్రీవారిని శుక్రవారం జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, నెహ్రూ మనవడు జ్యోతుల అనీష్ నెహ్రూ, జ్యోతుల నెహ్రూ కుమార్తె అల్లుడు తోట సునీత సర్వారాయుడు దంపతులు ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. బంగారు వాకిలిలోని బంగారు రథాన్ని కూడా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ పది రోజుల పాటు ఉత్తర ద్వార దర్శకం కల్పిస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుందన్నారు. దర్శనం కోసం ఏర్పాటు చేసిన టోకెన్ల కేంద్రంలో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని ఆ విషాద ఘటన చాలా బాధాకరమని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు.

# తొమ్మిదోవ రోజు కొనసాగుతున్న..





● కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు

**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 10 :** తొమ్మిదోవ రోజు 300 మంది పురుష అభ్యర్థులు దేహ దారుఢ్య పరీక్షలకు హాజరవగా 217 మంది అభ్యర్థులు తదుపరి వ్రాత పరీక్షకు అర్హత సాధించారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ తెలిపారు. జనవరి 8న వాయిదా కారణంగా హాజరు కాలేని అభ్యర్థులు జనవరి 11 న , శనివారం హాజరు కావాలన్నారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డు పోలీసు నియామక పక్రియలో భాగంగా ఉమ్మడి విశాఖపట్నం సంబంధించి కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు విశాఖపట్నం లో కైలాసగిరి వద్ద గల అనకాపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ ఆర్మ్ రిజర్వ్ మైదానం 9 వ రోజు దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. జనవరి 10 న నిర్వహించిన 9 వ రోజు పి.ఎం.టి. మరియ పి.ఈ.టి. పరీక్షలకు 600 మంది పురుష అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 300 అభ్యర్థులు మాత్రమే పి.ఎం.టి.పి.ఈ.టి. పరీక్షలకు హాజరయ్యారన్నారు. నియామకాల ప్రక్రియ వేకువ జామున 5 గంటల నుండే ప్రారంభం కావడం, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించడంతో, పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలు సకాలంలో పూర్తయ్యాయన్నారు. అభ్యర్థులకు మొదటగా సర్టిఫికెట్స్ పరిశీలించారు. ఆతర్వాత... బయోమెట్రిక్ తీసుకున్నారు. తదనంతరం పి.ఎం.టి./పి.ఈ.టి. పరీక్షలు నిర్వహించారు. తదుపరి (మెయిన్ వ్రాత పరీక్షకు ) పరీక్షకు 217 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. జిల్లా ఎస్పీ స్వీయ పర్యవేక్షణలో పిఎంటి, పిఈటి పరీక్షల ప్రక్రియ సజావుగా సాగాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఎల్.మోహన్ రావు, ఎఆర్ డిఎస్పీ పి.నాగేశ్వర రావు, ఎస్బీ ఇన్స్పెక్టర్ టి.లక్ష్మీ, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ టి.కళ్యాణి, ఆర్ ఐ లు ఎల్. మన్మధరావు, బి.రామకృష్ణారావు, ఐటి కోర్ ఎస్సై బి.సురేష్ బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# వార్డు పలు అభివృద్ధి పనులకు..



● శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ బొమ్మిడి రమణ



**ఎన్ఏడి, పెన్ పవర్, జనవరి 10 :** జీవీఎంసీ 90వ వార్డ్ లో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ బొమ్మిడి రమణ శంకుస్థాపన చేశారు. 90వ వార్డ్ లో సమస్యలకు ఆస్కారం లేకుండా వెంటనే ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఆదేశాలతో పరిష్కారం చేస్తున్నారు. వార్డ్ లోని కాకని నగర్ నందు బీటీ సబ్ రోడ్డులు గుంతల పడి రకపోకలకు ఇబ్బందికరంగా మారడంతో స్థానిక రెసిడెన్షియల్ అసోసియేషన్ ప్రతినిధులు, నాయకులు సమస్యను కార్పొరేటర్ బొమ్మిడి రమణ దృష్టికి తీసుకురాగా, నియోజకవర్గ ఎమ్మెల్యే సూచన మేరకు కాకనినగర్లో సబ్ రోడ్ల నిమిత్తం రూ.19.70 లక్షల జీవీఎంసీ వార్డ్ అభివృద్ధి నదులు మంజూరు చేయించడమే కాకుండా, నేడు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. అలాగే కాకనినగర్లో అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న మొక్కపాటి సత్యనారాయణ కుటుంబానికి శాసనసభ్యులు గణబాబు చేతులు మీదుగా బాధిత కుటుంబానికి రెండు లక్షల, నలభై ఎనిమిది వేల ఏడు వందల యాభై ఏడు రూపాయల అందజేశారు. బుచ్చిరాజుపాలెం, ఎన్ఎస్టిఎల్ వద్ద ఉన్న వైష్ణవాలయాలను పవిత్ర వైకుంఠ ఏకాదశి సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారిని సతి సమేతంగా కార్పొరేటర్ బొమ్మిడి రమణ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డ్ అధ్యక్షులు యలమంచిలి ప్రసాద్, ఏఈ వెంకటలక్ష్మీ, వార్డ్ కార్యదర్శి కలిశెట్టి కానకరావు,
వర్క్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, కాకనినగర్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్ మోహన్, విమాన్ నగర్ అధ్యక్షులు గొట్టిపాటి సురేష్, కాకని నగర్ అసోసియేషన్ ప్రతినిధులు లలిత, ఈశ్వర్ కుమారి, రాధిక, రాణి, మురళి, నామాల చైతన్య, రమణ, స్థానిక నాయకులు రాం ప్రసాద్, ఏఎస్ఆర్ శ్రీను, శ్యామ్, ఉగంటేశ్వర్రావు, శ్రీ కాంత్, నాగు, సైదిశ్వరరావు, జోగా రావు, తదితరులు పాల్గొన్నారు.





## షాపర్స్ స్టాప్ లో ప్రారంభోత్సవ కార్యక్రమంలో..

పాల్గొన్న పేడాడ రమణీకుమారి





**ఎన్ఏడి, పెన్ పవర్, జనవరి 10 :** విశాఖపట్నం షాపర్స్ స్టాప్ లో ఎక్స్క్లూసివ్ ట్రంక్ షో ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు మరియు వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి ముఖ్య అతిధగా పాల్గొన్నారు. ఆమెతోపాటు స్టోర్ హెడ్ రాజన్ దాస్, మేనేజర్ సాయి గణేష్, హుస్సేన్, మహిళలు కస్టమర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు

**విశాఖ క్రైమ్ బ్యూరో,పెన్ పవర్, జనవరి 10 :**మైనర్ బాలిక పై పలు మార్లు అత్యాచారానికి పాల్పడి, గర్భవతిని చేసిన కేసులో శుక్రవారం విశాఖ స్పెషల్ పోక్సో కోర్టు సంచలన తీర్పు, నిందితు డికి 20 సం.ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.4,00,000/- జరిమానా , సదరు జరిమానా రూ.4,00,000/- ను బాధితురాలికి నష్ట పరిహారంగా ఇవ్వాలని తీర్పు వెలువరించి న గౌరవ న్యాయస్థానం.2021 సంవత్సరం నం దు నిందితుడు చిప్పాడ భార్గవ ఫన్ బకెట్ భార్గవ్ (25) , బాధితురాలిని(14) టిక్ టాక్ వీడియోల చిత్రీకరణ నెపంతో తన నివాసానికి తీసుకువెళ్ళి, బాధితురాలు దుస్తులు మార్చు కొనే నగ్న వీడియోలు నిందితుడి వద్ద ఉన్నాయ ని ఆమెను బెదిరించి, పలు మార్లు అత్యాచారా నికి పాల్పడ్డాడు, విషయం బయటకు చెబితే ఆ వీడియోలను సామాజిక మాధ్యమాలలో బయ టపెడతానని బెదిరించాడు, కొన్ని రోజులు తరు వాత బాధితురాలికి కడుపు నొప్పి రావడంతో, బాధితురాలి తల్లి ఆమెను ఆసుపత్రికి తీసుకు వెళ్లగా వైద్యులు బాలిక 04 నెలల గర్భవతి అని తెలియజేశారు, పై విషయం పై తల్లి ఇచ్చిన ఫి ర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిన ది. ఈ కేసులో విశాఖపట్నం గౌరవ స్పెషల్ పో క్సో కోర్టు జడ్జి ఆనంది, నందు విచారణ ముగిసి న తర్వాత నిందితుడుకు కఠిన కారాగార శిక్ష మరియు రూ.4,00,000/- జరిమానా, సదరు జరిమానా రూ.4,00,000/- ను బాధితురాలికి నష్ట పరిహారంగా ఇవ్వాలని తీర్పు వెలువరించి న గౌరవ న్యాయస్థానం.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, జనవరి 10 :** జీవీఎంసీ 90వ వార్డు, విమాన్ నగర్ నివాసి అయిన సత్యనారాయణకి వైద్య ఖర్చుల నిమిత్తం సుమారుగా రూ.2,48,757లు సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే పెథకంశెట్టి గణబాబు స్వయంగా అతని నివాసముకి వెళ్లి అందజేశారు.

ఈ కార్యక్రమంలో 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడీ రమణ, టీడీపీ వార్డ్ ప్రెసిడెంట్ యలమంచిలి ప్రసాద్, మరియు కెకె సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే

56వ వార్డు, ఆర్ పి పేట, కాంచరపాలెం నివాసి అయిన పి ఎం ఎన్ ఏ ఆర్ లక్ష్మికి వైద్య ఖర్చుల నిమిత్తం సుమారుగా రూ.68,289లు సీ.ఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్వయంగా ప్రభుత్వ విప్, పచ్చిమి ఎమ్మెల్యే గణబాబు ఆమె నివాసముకి వెళ్లి అందజేశారు.

ఈ కార్యక్రమంలో 56వ వార్డ్ కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, మరియు టీడీపీ వార్డ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసు వెల్ఫేర్ డే, పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు








**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**

**విజయనగరం క్రైమ్ బ్యూరో,పెన్ పవర్, జనవరీ 10 :**సిబ్బంది సమస్యల పరిష్కారంకు ప్రత్యేకంగా పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించి పోలీసు సిబ్బం ది సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపడతానన్న జిల్లా ఎస్పీ,విజయనగరం జిల్లా పోలీసుశాఖలో వివిధ హెూదాల్లో పని చేస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సమస్యల పరి ష్కారానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ జనవరి 10 న జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించి, సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, ఐ.పి.ఎస్ మాట్లాడుతూ – పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన ని, పోలీసు సంక్షేమానికి ప్రాధాన్యత కల్పిస్తాన న్నారు. "పోలీసు వెల్ఫేర్ డే" నిర్వహించుటలో భాగంగా పోలీసు సిబ్బంది ఒక్కొక్కరిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాల యంలోని తన చాంబరులోకి పిలిచి, వారి వ్యక్తి గత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలను తెలుసుకొని, వారి నుండి విజ్ఞాపనలు స్వీకరిం చారు. సిబ్బంది విజ్ఞాపనలు పరిశీలించిన జిల్లా ఎస్పీ, వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పం దించారు. పోలీసు సిబ్బంది తెలిపిన వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను జిల్లా ఎస్పీ స్వయం గా పుస్తకంలో నోట్ చేసుకొని, వాటి పూర్వాప రాలు,పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగ తిన చర్యలు చేపడతానని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# సజావుగా కొనసాగుతున్న పోలీసు కానిస్టేబులు








## ఉద్యోగాల నియామక ప్రక్రియ

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్ బ్యూరో,పెన్ పవర్, జనవరి 10 :** స్టైఫెండరీ పోలీసు కానిస్టేబులు ఉద్యోగ నియా మకాలకు ప్రాధమిక రాత పరీక్షలో అర్హత సాధిం చిన అభ్యర్ధులకు పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జనవరి 10న తెలిపారు.జనవరి 10న నిర్వహించిన 9వ రోజు పి.ఎం.టి. మరియ పి.ఈ.టి. పరీక్షలకు 600 మంది పురుష అభ్య ర్ధులు,హాజరుకావాల్సి ఉండగా, 408 అభ్యర్థు లు మాత్రమే పి.ఎం.టి.పి.ఈ.టి. పరీక్షలకు హాజ రయ్యారన్నారు. నియామకాల ప్రక్రియ వేకువ జామున 5గంటల నుండే ప్రారంభం కావడం, ప్ర ణాళికాబద్ధంగా వ్యవహరించడంతో, పి.ఎం.టి. మరియు పి.ఈ.టి. పరీక్షలు సకాలంలో పూర్త య్యాయన్నారు. పోలీసు నియామకాల ప్రక్రియ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వ రరావు స్వయంగా పర్యవేక్షించారు.అభ్యర్థులకు ముందుగా హాల్ టికెట్స్ పరిశీలించి, పోలీసు పరేడ్ గ్రౌండులోకి అనుమతించారు. అనంతరం, అభ్యర్థుల విద్యార్హతలు, రిజర్వేషన్లు, వయస్సు నిర్ధారించే ధృవపత్రాలను పరిశీలించి, అన్ని సర్టిఫికేట్స్ సక్రమంగా ఉన్న అభ్యర్థులకు మా త్రమే బయోమెట్రిక్ తీసుకొని, పి.ఎం.టి. పరీక్ష లకు అనుమతించామన్నారు. ఆధునిక సాంకే తిక నైపుణ్యం కలిగిన డిజిటల్ ఇక్విప్ మెంట్స్ వినియోగించి, అభ్యర్థుల ఎత్తు,ఛాతీ కొలత లను నిర్ధారించి, అర్హత సాధించిన అభ్యర్థులకు పి.ఈ.టి. పరీక్షలను అనుమతించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ నియామక ప్రక్రియలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి. నాగేశ్వరరావు, డిఎస్పీలు ఎం.వీరకుమార్, యూనివర్స్, ఎస్.బాపూజీ, టి.ఎన్.శ్రీనివాసరావు, కే.థామస్ రెడ్డి, ఎఓ పి.శ్రీనివాసరావు, పలువురు సిఐలు, రిజర్వు ఇన్స్పెక్టర్స్, ఎస్సైలు, ఆర్.ఎస్.ఐ.లు పిఈటీలు మరియు ఇతర పోలీసు అధికారులు, పోలీసు కార్యాలయ ఉద్యోగులు పాల్గొని, ఎంపిక ప్రక్రి య సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహిం చారు.

# ఘనంగా ముగిసిన త్యాగరాజ ఆరాధనోత్సవాలు...

**అనపర్తి,పెన్ పవర్,జనవరి 10:**అనపర్తి శ్రీ శారదా సంగీత కళా సమితి వారి 26వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు ఘనంగా వస్తాయి. చివరి రోజు అయిన

శుక్రవారం రాత్రి శివశ్రీ నృత్యకళానికేతన్ వారి శాస్త్రీయ కూచిపూడి నృత్య ప్రదర్శనలు వైభవంగా జరిగాయి. తేతల ఉపేంద్రరెడ్డి, అనపర్తి పొల్ట్రీస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో "శివశ్రీ నృత్య కళానికేతన్, శ్రీకాకుళం" గురువర్యులు నాట్యప్రవీణ డా. శ్రీకాంత్ రఘుపాత్రుని మరియు శిష్యబృందం వారిచే శాస్త్రీయ కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కూచిపూడి నృత్యరూపకాలైన గిరిజా కళ్యాణం, దశావతార రూపిణి, శ్రీనివాస కళ్యాణం, నారాయణ తీర్థుల తరంగం మొదలగు నృత్యాంశాలను ప్రేక్షకులకు నయనానందకరంగా ప్రదర్శించి మెప్పించారు. వీరికి విద్వాన్ కుమార సూర్యనారాయణ, విదుషి కరి యామిని కృష్ణ గాత్రంతో, నట్టువాంగం పై విద్వాన్ డా. శ్రీకాంత్ రఘుపాత్రుని, మృదంగం పై విద్వాన్ ఎన్. ఫణికుమార్, వాయులీనం పై విద్వాన్ పి. ఆంజనేయులు, వేణువుతో విద్వాన్ ఎస్. కుమార్ బాబు సహకారాన్ని అందించారు. కార్యక్రమానంతరం శ్రీకాంత్ రఘుపాత్రుని, శిష్యబృందం మరియు సహవాద్యకరులను తేతల ఉపేంద్రరెడ్డి, తేతలి సత్యసాయి రామారెడ్డి, శ్రీ శారదా సంగీత కళాసమితి సభ్యులు తదితరులు సన్మానించారు. గత ఎనిమిది రోజులుగా శ్రీ శారదా సంగీత కళాసమితి ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయని పలువురు వక్తలు, శ్రోతలు, ఆహూతులు కొనియాడారు. తేతలి శ్రీ సత్యసాయి రామారెడ్డి, ఎం.ఎస్ జనరల్ సర్జన్, అతిథిగా హాజరైన ఈ కార్యక్రమానంతరం కీ.శే. శ్రీ నల్లమిల్లి బుల్లిరెడ్డి జ్ఞాపకార్థం వారి సతీమణి సుశీల వితరణతో సభకు విచ్చేసిన వారందరికీ ప్రసాదం అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమాలలో సమితి అధ్యక్షులు తమలంపూడి చిన్న ఆదిరెడ్డి, ఉపాధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన బాలకృష్ణారెడ్డి, కార్యదర్శి రఘునాథరెడ్డి , సహాయ కార్యదర్శులు కొవ్వూరి సత్యనారాయణ రెడ్డి(సక్కు), మారెళ్ళ శ్రీకృష్ణ ఫణీంద్ర, కోశాధికారి వెంకట మునేశ్వర్ రెడ్డి, సమితి సభ్యులు బివివి రమణ, ఎల్ ఫణి కుమార్, కొవ్వూరి వెంకటరెడ్డి, కర్రి వెంకట రామకృష్ణారెడ్డి, కర్రి వెంకటరెడ్డి, పాలి ఆంజనేయులు, సత్తి రామారెడ్డి, తాడి శ్రీనివాసరెడ్డి, కర్రి శ్రీచంద్ర శేఖర రెడ్డి, చీకట్ల బూరయ్య, కర్రి అశోక చక్రవర్తి పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుటుంబ సభ్యులు

**జనసేన కొత్తపేట ఇంచార్జ్ బండారు శ్రీనివాస్**





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 10:**ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని వేకువ జామున కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కుటుంబ సభ్యులు జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, వీరిని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ వైకుంఠ వాసున్ని ఉత్తర దర్శనం అనంతరం ఆలయ అర్చకులు సత్యానందరావు కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరుటూరి నరసింహరావు, ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), కంఠంశెట్టి శ్రీనివాస్, వంటిపల్లి పాపారావు, మైగపుల గురవయ్య నాయుడు, ఎపుగంటి వెంకటేశ్వరరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండిసత్వర సేవలందించాలి

**అధికారులకు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశం**






**సీతానగరం, పెన్ పవర్, జనవరి:10:**ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. సత్వర సేవలు అందించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. శుక్రవారం సీతానగరం మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వారం నాడు ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండిపారదర్శకమైనసేవలందించాలని సూచించారు. ప్రజలే దేవుళ్ళనివారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మండలంలో ఉన్న వ్యవసాయ, విద్యా, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్యం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఇలా పలు శాఖల అధికారులతో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చర్చించారు. ముఖ్యంగా త్రాగునీరు, వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీల వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనుల గురించి సమీక్షించారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం గానీజాప్యం గాని లేకుండా చూడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి పలు మార్గదర్శకాలను అధికారులకు సూచించారు ఈ సమావేశంలో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీడీఓ యం.భారతి , ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ , సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సెక్రటరీ లు, విఆర్వోలు, మండల గ్రామస్థాయి అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి పూజలు

**పెద్దాపురం, పెన్ పవర్, జనవరి 10 :** పెద్దాపురం పట్టణ, మండల పరిధిలో గల గ్రామాల్లో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు ఉదయం నుంచి స్వామి వారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకున్నారు. పెద్దాపురం పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీకృష్ణ మందిరం, రామాలయాలు, కట్టమూరు శ్రీకేశవ పట్టాభి రామస్వామి, తొలి తిరుపతి శ్రీశృంగార వల్లభస్వామి, జగన్నాథస్వామి, జి. రాగంపేట వేణుగోపాలస్వామి ఆలయాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తిరుమంజనం,



విష్ణుసహస్రనామ, భగవద్గీత పారాయణాలు, తదితర పూజా కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు, ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేశారు.

## వెండి గజ వాహనంపై ఊరేగిన స్వామి అమ్మవార్లు



**అన్నవరం, పెన్ పవర్ ,జనవరి 10 :** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్నవరం సత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవారు శుక్రవారం రాత్రి వెండి గజ వాహనంపై విహరించారు. కొండ దిగువన తొలి పావంచాల వద్ద వెండి గజ వాహనంపై స్వామి అమ్మవార్లను వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి ఆసీనులు గావించారు. దేవస్థానం ఈవో సుబ్బారావు దంపతులు టెంకాయ కొట్టి సేవను ప్రారంభించారు. గ్రామంలోని మెయిన్ రోడ్డు రైల్వే స్టేషన్ రోడ్డు ఈరంకి వారి వీధి మీదుగా గ్రామపుర వీధుల్లో వెండి గజ వాహనంపై విహరించి ప్రజలకు దర్శన భాగ్యం కల్పించారు.

## సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో మండల మహిళా సంఘం ప్రెసిడెంట్ రాధా పుట్టినరోజు వేడుకలు



**సీతానగరం, పెన్ పవర్, జనవరి:10:**సీతానగరంమండల కేంద్రం జిల్లా సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు అధ్యక్షతన సిపిఐ ఎంఎల్ పార్టీ మండల మహిళా సంఘం ప్రెసిడెంట్ కడితల రాధా 33వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల మహిళా సంఘం ప్రెసిడెంట్ రాధా కేక్ కట్ చేసి పార్టీ సభ్యులకు పంచారు. ఈ నేపథ్యంలోనే మందు గుండు సామాన్లు కాలుస్తూ సిపిఐ ఎంఎల్ పార్టీ సభ్యులు రాధకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలివెల వీరబాబు మాట్లాడుతూ గత 8 ఏళ్లుగా కడితల రాధా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాలుపంచుకుంటూ పేద ప్రజలకు సేవా కార్యక్రమాలను అందిస్తున్నారని అన్నారు. సిపిఐ ఎంఎల్ పార్టీ బలోపేతానికి రాధా అందించిన కృషి గర్వించదగినదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నందమూరి చిట్టి స్వామి,మండల అధ్యక్షుడు సిద్ధే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులు అరెస్టు



**గోకవరం , పెన్ పవర్, జనవరి 10 :** స్కూటీపై గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై పవన్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ కు వచ్చిన సమాచారం మేరకు ఇచ్చిన ఆదేశాలతో డీఎస్పీ దేవకుమార్, సిఐ సత్యకిషోర్ పర్యవేక్షణలో గురువారం సాయంత్రం ఎస్సై పవన్ కుమార్ స్థానిక ఆర్టీసీ బస్టాండు వద్ద గంజాయిని స్కూటర్ పై తరలించేందుకు సిద్ధంగా ఉన్న గంగవరం మండలం కొత్తాడ గ్రామానికి చెందిన పొడుగు జయరాజు,నెల్లిపూడి గ్రామానికి చెందిన కొంజెర్ల ఈశ్వరవరప్రసాద్ లను అరెస్టు చేసి వారి వద్దనుండి సుమారు 6.250 కేజీల గంజాయిని, స్కూటర్ ను రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిని రిమాండుకు తరలించనన్నామని స్వాధీనం చేసుకున్న గంజాయి సుమారు 31,250 రూపాయలు ఉంటుందని ఎస్సై తెలిపారు.

## కరాటంకి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జనవరి 10 :**పోలవరం నియోజకవర్గం రథసారథి, డి సి సి బి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు అందరికీ ఆదర్శమని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు, పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ లు అన్నారు .శుక్రవారం కరాటం రాంబాబు పుట్టినరోజు సందర్భంగా బుట్టాయిగూడెం లోని ఆయన ఇంటి వద్ద కి వెళ్లి శుభాకాంక్షలు చెప్పి తిరుపతి నుండి తెచ్చిన లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి ఆయన ఎంతో సేవ చేశారని కొనియాడారు. సీనియర్ రాజకీయ వేత్తగా నియోజకవర్గంలోని మంచి పేరున్న నాయకుడిగా ఎదిగారన్నారు .ఎంతోమంది నాయకులకు ఆయన ఆదర్శమని అన్నారు. నియోజకవర్గంలోని కూటమి నాయకులు ,కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.

# పశుపోషకులకు ప్రయోజనకరం గోకులం షెడ్లు



**సీతానగరం, పెన్ పవర్, జనవరి:10:**సీతానగరం మండలంలోరాపాక గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన పశువుల షెడ్డు (గోకులం) ను ముందుగా కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అనంతరం ఎమ్మెల్యేమాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో గోవుల సంక్రాంతి పండుగ ముందే వచ్చింది నేడు రాష్ట్రంలో రైతులందరికీ ముఖ్యంగా పాడిరైతులందరికీ పండగ దినోత్సవంగా భావించాలని పేర్కొన్నారు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులునారా చంద్రబాబునాయుడు విజన్ తో, ఉపముఖ్యమంత్రివర్యులుకొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయ సాధనలో రైతులందరికీ మేలు జరగాలి అలాగే పాడి పంటలతో సమృద్ధిగా ఉండాలి

పల్లెలు పచ్చగా ఉండాలని తెలిపారు, ప్రతీ ఒక్కరూ సంక్రాంతి పండుగతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ నేడు రాష్ట్ర వ్యాప్తంగా గోకులం షెడ్డు ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఉపముఖ్యమంత్రివర్యులుపవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో ప్రారంభించడం జరుగుతుంది. మన రాజానగరం నియోజకవర్గానికి ఇప్పటి వరకు 200 గోకులాలు మంజూరు అయ్యాయని కొన్ని నిర్మాణాలు పూర్తి అయ్యాయని మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కోరుకొండ, సీతానగరం, రాజానగరం మండలాల్లో 30 గోకులాలు ప్రారంభించి రైతులకు అందజేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు, ఎనర్జీ ఎస్ ఎంపీడీఓ లు, ఇతర ప్రభుత్వ అధికారులు ఈ కార్యక్రమం పట్ల రైతులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.. ఈ కార్యక్రమం ద్వారా పాడి పరిశ్రమ మరింత అభివృద్ధి చెందుతుందని, అలాగే రైతులకు ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలు అందిస్తున్నారని. ఇది మంచి ప్రభుత్వం అని రైతులు కొనియాడుతున్నారన్నారుసంక్రాంతి మాకు ముందే వచ్చింది.. గోకులం షెడ్ నిర్మాణంలో పశువులకు నీటి కుండీలు, దాణా తినడానికి సదుపాయాలు ఏర్పాటు చేసారని రైతులు పేర్కొన్నారన్నారు..

రాజానగరం నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతం కాబట్టి రైతులందరూ ఈ గోకులాల ద్వారా పాడి పరిశ్రమ ద్వారా అభివృద్ధి చెంది రానున్న రోజుల్లో ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, మేకలు పెంపకం ద్వారా రైతులందరూ మరింత ఆదాయం పొందాలని ఆశిస్తున్నాన

ని ఈ సందర్భంగా తెలియజేసారు.. గోకులాలను మంజూరు చేసిన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మరొక్క సరి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భక్తిపారవస్యంతో ముక్కోటి పూజలు....







**అనపర్తి,పెన్ పవర్,జనవరి 10.** ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా నియోజకవర్గంలోని వైష్ణవాలయాలు, శివాలయాలు, ఆంజనేయ స్వామి ఆలయాలలో భక్తిపార వస్యంతో భక్తులు పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో అనపర్తి పాత ఊరులోని కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారికి ముక్కోటి ఏకాదశి పర్వదినం పురస్కరించుకుని తులసి పత్రి, చామంతులతో భక్తుల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి అమ్మవార్లను విశేషాలంకరణ గావించారు. భక్తులు ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాల స్వీకరించారు. పొలమూరు మదన గోపాలస్వామి ఆలయంలో, రామవరం ఆంజనేయస్వామి ఆలయంలో, కుతుకులూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొందరు భక్తులు ముక్కోటి సందర్భంగా పూర్తి ఉపవాసం చేశారు. ప్రాత కాలం నుంచి భక్తులు దేవాలయాల బాటపట్టారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు.

## రత్నగిరిపై ముక్కోటి ఏకాదశి వేడుకలు



స్వామి అమ్మవార్లను దర్శించి తరించిన భక్తజనులు



**అన్నవరం, పెన్ పవర్, జనవరి 10 :** ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా అన్నవరం రత్నగిరిపై వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున 5 గంటల నుంచి ఉత్తర ద్వార దర్శనానికి భక్తులను అనుమతించడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. స్వామివారి ప్రధానాలయంలో ఉత్తర ద్వారం దగ్గర వివిధ సుగంధ భరితమైన పుష్పమాలికలతో అందంగా తీర్చిదిద్దిన వేదికపై శ్రీమహావిష్ణువు లక్ష్మీదేవి రూపంలో సత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను అందంగా అలంకరించి ఆసీనులు గావించారు. ఆలయ ప్రధాన అర్చకులు కోట సుబ్రహ్మణ్య శర్మ ఆధ్వర్యంలో అర్చకులు పండితులు స్వామి అమ్మవార్లకు సాంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నవరం సత్యదేవుని ఆలయం ఎంతో ప్రాముఖ్యత ప్రసిద్ధి గావించడంతో పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అనంతలక్ష్మి సమేత శ్రీ సత్య దేవుడిని దర్శించి పునీతులయ్యారు. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ విషయంలో తిరుమల తిరుపతి దేవస్థానం లో జరిగిన ఘటనపై ఇక్కడి దేవస్థానం అధికారులు అప్రమత్తమై భద్రతా విభాగం సిబ్బందిని ముందస్తు చర్యల్లో భాగంగా అప్రమత్తం చేశారు. కొండ పైన అడుగడుగునా పోలీసు సిబ్బందిని ఎస్పీఎఫ్ సిబ్బందిని దేవస్థానం గార్డులను భద్రతా చర్యల్లో భాగంగా అప్రమత్తం చేసి నిఘాను మరింత పటిష్టం చేశారు. స్వామివారి తూర్పు రాజగోపురం దగ్గర నుంచి ఉత్తర ద్వార దర్శనం పూర్తయి వెలుపలకు వచ్చేవరకు గార్డులను క్యూలైన్ల వద్ద నియమించారు. ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు ఉత్తర ద్వార దర్శనం వద్ద రద్దీ కొనసాగింది. ఆలయ ఏఈవో కొండలరావు పర్యవేక్షణలో క్యూలైన్లు వేగంగా జరిగాయి. ఎప్పటికప్పుడు దేవస్థానం ఈవో సుబ్బారావు క్యూలైన్లను ఇతర ప్రదేశాలను పర్యవేక్షణ చేస్తూ అధికారులను అప్రమత్తం చేశారు. తుని మండలం తేటగుంట శివారు గవరపేట నుంచి వచ్చిన చిన్నారుల కోలాట బృందం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. సత్యదేవ నిత్య అన్నదాన పథకం ట్రస్టు ద్వారా సుమారు 50 లీటర్ల పాలను చిన్నారులకు పంపిణీ చేశారు.



## తాళ్లూరులో ఘనంగా ముక్కోటి ఏకాదశి





**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, జనవరి 10:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా గండేపల్లి మండలం తాళ్ళూరు గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచే భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ఈసందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం హంస, గరుడ, ఆంజనేయ, సర్ప వాహనాలను గ్రామంలో బాజాభజంత్రీల మధ్య ఊరేగించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ఈవో ఉనమట్ల రాజేష్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ దాపర్తి సీతారామయ్య అన్ని విధాలుగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్వామివారిని జనసేన ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై స్వామి వారిని దర్శించుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, టీడీపీ మండలాధ్యక్షుడు పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

## మల్లేపల్లిలో ఏకాహం



**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, జనవరి 10:** గండేపల్లి మండలం మల్లేపల్లిలోని నీలికుండీలపేట రామాలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో మహిళలు ఏకాహం నిర్వహించి 24 గంటలు పాటు భజన కార్యక్రమాలు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు భజన కార్యక్రమానికి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి ప్రసాద వితరణ చేపట్టారు.

# ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ధర్నా




**తాడేపల్లిగూడెం , పెన్ పవర్,జనవరి 10:**ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం పెంటపాడు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఇళ్ల స్థలాలు కేటాయించాలని నినాదాలు చేశారు.ఈ ధర్నానుద్దేశించి వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.లక్ష్మణరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అభాగ్యులైన నిరుపేదలను నిర్లక్ష్యం చేసిందని వివరించారు. మండలంలోని పెంటపాడు,ఆకుతీగపాడు, జట్లపాలెం,కస్పా పెంటపాడు, వల్లూరుపల్లి గ్రామాల్లో ఇళ్ల స్థలాలు లేని వారిని గుర్తించారని, కానీ వారికి స్థలాలు కేటాయించ లేదని దుయ్యబట్టారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఆర్థిక సహాయం అందజేస్తామని ఇచ్చిన హామీల మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. పట్టాలు మంజూరు చేయాలని, ఐదు లక్షల ఆర్థిక సహాయం అందజేయాలని లక్ష్మణరావు ప్రభుత్వాన్ని కోరారు. వీరంతా అద్దెకు నివసిస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారేనని, ఏదైనా అనారోగ్యం పాలైతే ఇంటి యజమాని, అద్దెకు ఉన్న వారిని ఇల్లు ఖాళీ చేయించే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దెకు ఉంటున్న వారి కుటుంబంలో ఎవరైనా మరణిస్తే వారిని ఆ ఇంటి నుండి తక్షణమే ఖాళీ చేయిస్తున్నారని, సరైన ఉపాధి లేకపోవడంతో ఇంటి అద్దెలను చెల్లించలేక, పిల్లలను చదివించలేక, వారిని పోషించలేక దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నా రని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పెంటపాడు మండల తహసీల్దార్ ఏడిద కోట శ్రీనివాస్ కి వినతి పత్రాన్ని అందజేశారు. తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇళ్ల స్థలాల విషయమై ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని, తమకు ఎటువంటి సూచనలు ఇవ్వలేదని చెప్పారు. అధికారికంగా ఇళ్ల స్థలాల విషయమై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన వెంటనే మండలంలోని అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందించే దిశగా ఇస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వంకా అప్పారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దిద్దే నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు కొణతాల నాగరాజు, ఉయ్యూరి సత్యనారాయణ, మోర్చ రాజేష్, దున్న జాన్ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ శ్రీదేవి కి డాక్టరేట్



**అమలాపురం రూరల్, పెన్ పవర్, జనవరి,10:**అమలాపురం ఎస్కేబీఆర్ కళాశాల ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి నల్లా శ్రీదేవి పార్వతికి ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. తూర్పుగోదావరి జిల్లాలో అరటి ఉత్పత్తి మార్కెటింగ్ అనే అంశంపై చేసిన పరిశోధనలకు శ్రీదేవికి డాక్టరేట్ అవార్డు లభించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్థిక శాస్త్ర ఆచార్యులు డా.జి.నాగరాజా నేతృత్వంలో పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఇదిలా వుండగా శ్రీదేవి స్లెట్ (స్టేట్ లెవెల్ ఎలిజిబులిటీ టెస్ట్)లో కూడా ఉత్తీర్ణత సాధించారు. సామాజిక సేవలో భాగంగా శ్రీదేవి అమలాపురం మునిసిపాలిటీ 26 వ వార్డు కౌన్సిలర్ గా సేవలందించారు. కాగా శ్రీదేవి అమలాపురం మాజీ మున్సిపల్ చైర్మన్, పట్టణ ప్రముఖులు నల్లా విష్ణు మూర్తి కుమార్తె. శ్రీదేవికి డాక్టరేట్ ప్రదానం చేయటం పట్ల ఎస్.కె.బి.ఆర్.కళాశాల పాలక వర్గ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, కార్యదర్శి తాతా అవధాని, సభ్యులు డి.ఎస్.ఎన్. రాజు, ప్రిన్సిపాల్ నూకల శ్రీనివాస్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు.

## పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయి




**కుక్కునూరు,పెన్ పవర్,జనవరి 10** :సంక్రాంతి పండుగ సందర్భంగా ఎవరైనా చట్టవ్యతిరేకమైన కోడి పందాలు,పేకాట,గుండాట నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కుక్కునూరు తహశీల్దార్ రమేష్ బాబు తెలిపారు. శుక్రవారం కుక్కునూరు కూడలిలో ప్రజలకు అవగాహన చేశారు.సాంప్రదాయంగా రంగవల్లీలు,కబడ్డీ పోటీలు,వాలీబాల్ వంటి ఆటలు ఆడుకోవాలని తెలిపారు.చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, కొంతమంది పై బైండోవర్ కేసులు నమోదు చేశామని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నరసింహారావు,రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మన సాంప్రదాయం... మన సంక్రాంతి...





● జి.బి.ఆర్ లో వైభవంగా సంక్రాంతి సంబరాలు..

**అనపర్తి,పెన్ పవర్,జనవరి 10:** సంస్కృతి సంప్రదాయాల్లో భాగంగా మన సంక్రాంతి.. మన సంప్రదాయం..అనే నినాదంతో సంక్రాంతి వేడుకలు జిబిఆర్ కళాశాల ఆవరణలో యాజమాన్యం అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల విద్యార్థులలో అవగాహన పెంచడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు పతంగుల పోటీలు, వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులతో పాటు వారి తల్లులకు కూడా ప్రాధాన్యతనిచ్చేలా వారికి రంగవల్లుల పోటీలు, ఫుట్ ఫెస్ట్ పోటీలు నిర్వహించి బయటి న్యాయనిర్ణేతలచే జడ్జిమెంట్ చేయించి విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగినది. నర్సరీ ఎల్.కే.జీ యూ.కే.జీ విద్యార్థులకు భోగిపం డ్లను పోయడం జరిగినది. గంగిరెద్దుల ఆటలు, పులివేషాలు, కోడిపందాలు, గొబ్బిళ్ళు, భోగిమంటలు, హరిదాసులు, పూర్వకాలం నాటి గ్రామీణ వాతావరణాన్ని తలపింపజేసేలా గుడిసెలు, నృత్యకార్యక్రమాలు, వివిధ రకాల ఆటలు, విద్యార్థుల రకరకాల వేషధారణలు, కోలాటాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం జి.బి.ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్ హరిప్రసాద్, హై స్కూల్ హెచ్ఎం రామారావు, ప్రైమరీ హెచ్ఎం భువనేశ్వరి, ప్రీ ప్రైమరీ హెచ్ఎం కామాక్షి, ఏసీ క్యాంపస్ హెచ్ఎం వరలక్ష్మి, ఇంఛార్జులు శ్రీ వెంకట రెడ్డి, వెంకట రెడ్డి ఏవో ఆచారి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు నల్లమిల్లి వెంకట రెడ్డి (నేషనల్), మారెళ్ల పురుషోత్తమ శర్మ, జి.బి.ఆర్ మేనేజ్మెంట్ సభ్యులు, గవర్నింగ్ బాడీ మెంబర్ గొలుగూరి రామారెడ్డి (రాము), పీజీ కోర్సుల డైరెక్టర్ బి. రత్నారెడ్డి, డిగ్రీ కాలేజ్ డైరెక్టర్స్ హరినాథ రెడ్డి, శ్రీ పాపిరెడ్డి, స్పోర్ట్స్ ఇంఛార్జ మహేంద్ర రెడ్డి, జూనియర్ కాలేజ్ డైరెక్టర్ ఎం. ఉమా వెంకట రెడ్డి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ నల్లమిల్లి పెద్దబ్బాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మండలంలోని శంకుస్థాపన కార్యక్రమం చేపట్టిన- రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి



**రాజవొమ్మంగి పెన్ పవర్ జనవరి 10:** రాజవొమ్మంగి మండలం లోని శుక్రవారం నాడు జడ్డంగి వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద రంప ఎమ్మెల్యే శిరీష దేవి భర్త విజయభాస్కర్ ఆలయంలో పూజలో పాల్గొన్నారు అనంతరం ఒట్టిగడ్డ గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన గోసాలను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు ఎమ్మెల్యే శిరీష దేవి కిమ్మలగడ్డ గ్రామంలోని రహదారికి శంకుస్థాపన చేశారు రంప ఎమ్మెల్యే వీడియోతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రహదారులు మెట్ల వేసిగాలికి వదిలేశారు కూటమి ప్రభుత్వ వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా మండలంలోని మూడు కోట్ల 50 లక్షలతో కిమ్మలగడ్డ నుంచి ముర్లా వారి వీధి వరకు ఐదు కిలోమీటర్ల రహదారి పనులకు శుక్రవారం రంపచోడవరం ఎమ్మెల్యే చేతుల మీదుగా శంకుస్థాపనచేశారు గత ప్రభుత్వంలోఈ మెట్ల వేసిన రహదారిపై అనేక ప్రమాదాలు సంభవించాయని వాహనదారులు విద్యార్థులు ఈ రహదారిపై పడి ఎన్నో గాయాలు పాలు అయ్యారని ఇప్పటికీ ఈ రహదారికి మోక్షం కలిగిందని మీ కల నెరవేర్చడానికి ఎల్లవేళలా నేను కృషి చేస్తానని ఆమె తెలిపారు ఈ గ్రామాల్లో మంచినీటి సమస్యలు కూడా పరిష్కరిస్తానని త్వరలో ఇంటింటికి కులాయి ఏర్పాటును మీ సర్పంచ్ ద్వారా వేయిస్తానని ఆమె అన్నారు లోదొడ్డి గ్రామంలో రహదారికి శంకుస్థాపన నిర్వహించారు గ్రామాల్లోని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని తగిన పరిష్కారం చేయిస్తానని ప్రజలకు హామీ ఇచ్చిన రంపచోడవరం ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు రాజకీయ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యా బాల మందిర్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**కొత్తపేట, పెన్ పవర్, జనవరి10:**డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో ముగ్గులు గొబ్బెమ్మల తో అలంకరించారు. విద్యార్థులు అందరూ చక్కగా సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ప్రాంగణానికి అందం తీసుకు వచ్చారు. విద్యార్థినిలు కోలాటం ప్రదర్శించి ఆకట్టుకున్నారు. బసవన్నల ఆటలతో అందరూ ఎంతో ఆనందించారు. పాఠశాల కరస్పాండెంట్ అనురాధ పండుగ విశిష్టత గురించి వివరించారు. విద్యార్థులు అందరికీ సంప్రదాయ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన వైష్ణవ ఆలయాలు





**గోకవరం, పెన్ పవర్, జనవరి 10** : వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం మండలంలోని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తంటికొండ శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయం, గుమ్మళ్ళదొడ్డి గ్రామంలోని శ్రీ సత్యనారాయణస్వామి వారి ఆలయం,ఇతర వైష్ణవ ఆలయాలలో భక్తులు ఉత్తరద్వారంగుండా స్వామి వార్లను దర్శించుకున్నారు.తంటికొండ ఆలయంలో తెల్లవారురుఝామున మూడు గంటలకు స్వామివారికి అభిషేకం నిర్వహించి నాలుగున్నర గంటలనుండి భక్తుల దర్శనార్థం ఉత్తర ద్వారం తెరిచారు. ఉదయం పదకొండు గంటలనుండి స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు.జిల్లా ఏఎస్పీ చెంచురెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు.అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర, కార్యనిర్వహణాధికారి వడ్డాది సత్యనారాయణలు ఆలయ మర్యాదలతో స్వామివారి చిత్రపటం, ప్రసాదాలను ఏఎస్పీ కి అందజేశారు.సుమారు నాలుగువేల మంది భక్తులు ఉత్తరద్వార దర్శనం చేసుకున్నారని,గోకవరం కు చెందిన భక్తులు పూసం వీరభద్రరావు దంపతుల సహాయంతో సుమారు ఐదువందల మంది భక్తులకు అన్నదానం నిర్వహించామని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డాది సత్యనారాయణ తెలిపారు.

## సత్యదేవుని దర్శించిన ఎమ్మెల్యే సత్యప్రభ



**అన్నవరం, పెన్ పవర్, జనవరి 10 :** వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరపుల సత్య ప్రభ శుక్రవారం అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి ఆలయ ఉత్తర ద్వార తొలి దర్శనం చేసుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సత్య ప్రభ కు వేద పండితులు ఆశీర్వచనం అందించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ సత్య దేవుని కోరుకున్నట్లు ఎమ్మెల్యే సత్య ప్రభ తెలిపారు.

# ఆ పది మందికి మంత్రులకు డేంజర్ బెల్స్



విజయవాడ, జనవరి 10, పెన్ పవర్: ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అర్నెల్లలోనే కొందరు మంత్రులతో ప్రభుత్వానికి తలనొప్పులు తప్పడం లేదు. పోలవరం, అమరావతి నిర్మాణానికి నిధుల వంటి విషయాల్లో ప్రభుత్వం సాధించిన విజయాల కంటే కొందరు మంత్రుల వ్యవహారాలకే జనంలో ఎక్కువ పబ్లిసిటీ లభించింది. ముఖ్యమంత్ర పదేపదే చెబుతున్నా వాటిని పట్టించుకోకుండా సాగిస్తున్న వ్యవహారాలతో చికాకులు తప్పడం లేదు.ఏపీలో టీడీపీ అధికారంలోకి రావడం అంత సులువుగా ఏమి జరగలేదు. ఐదేళ్లు ప్రతి పక్షంలో సవాళ్లు, అవమానాలు, కష్టాలని అధిగమించి అధికారంలోకి వచ్చారు. టీడీపీ అధ్యక్షుడు 53 రోజుల పాటు జైలు జీవితాన్ని కూడా అనుభవించాల్సి వచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత టీడీపీ నేతలు, ప్రజా ప్రతినిధులు ఆర్నెల్ల లోనే ఈ విషయాలు మర్చిపోయినట్టు వ్యవహరిస్తున్నారు.అవినీతి వ్యవహారాలకు దూరంగా ఉండాలని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని ముఖ్య మంత్రి పదేపదే చెబుతున్నా కొందరి తీరు మాత్రం మారడం లేదు. ఆర్నెల్లలోనే దాదాపు పది మందికి పైగా మంత్రుల పని తీరుపై తీవ్ర ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. అదే సమయంలో వారి పేర్లపైనే ఎందుకు చర్చ జరుగుతోందనే వాదన కూడా లేకపోలేదు. ఇప్పటి వరకు ఆరోపణలు వచ్చిన వారంతా ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారే కావడం మరో రకమైన చర్చకు కారణం అవుతోంది.ఏపీ మంత్రుల్లో అందరి కంటే ముందు రవాణా మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి అందరికంటే ముందు వార్తల్లో నిలిచారు. మంత్రి భార్య ఎస్కార్ట్‌గా రాలేదని పోలీస్ అధికారిని దుర్భాషలాడటం చర్చనీయాంశం అయ్యింది. ఆ తర్వాత అదే బాటలో ఇతర మంత్రులు నడిచారు.ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో చాలామంది తొలిసారి మంత్రి పదవుల్ని దక్కించుకున్న వారే ఉన్నారు. సీనియర్లను కాదని జూనియర్లకు మంత్రి పదవులు ఇస్తే వారంతా సొంత వ్యవహారాల్లో తలమునకలయ్యారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మంత్రులంతా అదే ఫాలో అవుతున్నారు. ఏదొక వివాదాన్ని తలకు ఎత్తుకుంటున్నారు.రామ్ ప్రసాద్ రెడ్డి తర్వాత వాసం శెట్టి సుభాష్ వ్యవహార శైలిపై టీడీపీ అధినేత చేసిన కామెంట్లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. సీనియర్లను కాదని టీడీపీల వాసంశెట్టి సుభాష్‌కు అవకాశం కల్పించడంతో సొంత పార్టీ నేతలు ఆయనకు వ్యతిరేకంగా మారారు. ఆ తర్వాత మంత్రి పార్థ సారధి, హోంమంత్రి అనిత, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, సివిల్ సప్లైస్ మంత్రి నాదెండ్ల, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఇలా ఒకరి తర్వాత ఒకరు కూటమి పార్టీల్లో నేతలు వార్తల్లో నిలిచారు.అయా శాఖల్లో అవినీతి వ్యవహారాలపై పత్రికల్లో ప్రముఖంగా కథనాలు రావడమో, మంత్రులు సంబంధం లేని వ్యవహారాల్లో తల దూర్చి బొప్పి కట్టించుకోడమో జరిగాయి. కొన్ని శాఖల్లో మంత్రులు శృతి మించి సంపాదనపై పడ్డారనే ప్రచారం జరగడంతో ప్రభుత్వానికి ఆర్నెల్లలోనే బోలెడు అప్రతిష్టను మూటగట్టేలా చేసింది. పోస్టింగులు, ప్రమోషన్లలో కొందరు మంత్రులు గల్లాలు తెరవడం, ఆ విషయాలు బయటకు పొక్కడం ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేలా చేసింది.అయితే మంత్రుల అవినీతి వ్యవహారాల్లో కొందరి పేర్లే ప్రముఖంగా బయట ప్రచారం జరగడం కూడా వ్యూహాత్మకమేనని భావన కూటమి పార్టీ నేతల్లో ఉంది. అయా పార్టీల్లో అంతర్గతంగా ఉన్న పరిస్థితులతో పాటు సమయం దాటిపోతే మళ్లీ అవకాశం వస్తుందో రాదోననే ఆందోళనతోనే మంత్రులు రెచ్చిపోతున్నారనే వాదన ఉంది.ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో తాము చేసిన పొరపాట్లు, తప్పుల్ని కవర్ చేయడానికి కులం, సామాజిక కార్డులను తెరపైకి తీసుకురావడం కూడా అయా పార్టీలకు కొత్త చిక్కులకు కారణమవుతోంది. తాము మాత్రమే తప్పు చేస్తున్నామా, మిగతా వారు శుద్ధపూసలా తరహా చర్చలతో ప్రధానంగా టీడీపీ ఇరకాటంలో పడుతోంది. కీలక శాఖలు, బాధ్యతలన్నీ కొందరి చేతుల్లో ఉంటే నిధులు లేని, ప్రాధాన్యత శాఖలపై ప్రచారం ఏమిటని వాదిస్తున్నారు. దీంతో అటు ప్రభుత్వ ప్రతిష్టపై ప్రభావంతో పాటు కూటమి పార్టీల తీరుపై ప్రజల్లో చర్చ జరుగుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది.

## ఏపీ ఫుట్ బాల్ టోర్నమెంట్-2024-25 ఏపీ ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో

# "కడప కెప్టెన్ పవన్ కుమార్ " టీం గెలుపు

కడప, జనవరి, 10 .( పెన్ పవర్ డెస్క్ ) ఏపీ ఫుట్బాల్ టోర్నమెంట్ 2024 -25 సంవత్సరానికి గాను ఏపీ ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో అనంతపురం ఆర్ డి టి గ్రౌండ్లో రెండు రోజులు ఫుట్బాల్ పోటీలు కడప అనంతపురం నెల్లూరు చిత్తూరు కర్నూలు మొదలైన ఇంటర్ ఫుట్బాల్ టోర్నమెంట్ జరగగా అందులో కడప పవన్ కుమార్ కెప్టెన్ సారథ్యంలో ప్రథమ బహుమతి సాధించినట్లు టీమ్ మేనేజర్ మురళి ఆనందం వ్యక్తం చేశారు.




# పార్టీలో నేతలు చెరో దారి



కాకినాడ, జనవరి 10, పెన్ పవర్: తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు నియోజకవర్గం టీడీపీకి కంచుకోటగా పేరు పడింది. పార్టీ పుట్టినప్పటి నుంచి 1999, 2019 మినహా ప్రతి ఎన్నికలోనూ టిడిపినే ఇక్కడ గెలిచింది. పార్టీ కష్టాల్లో ఉన్న 2004,2009లో సైతం కొవ్వూరులో తెలుగుదేశం అభ్యర్థులే గెలిచారు. అలాంటి చరిత్ర ఉన్న కొవ్వూరులో టీడీపీని చేజేతులా పార్టీ అధిష్టానమే నాశనం చేసుకుంటుందన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. కారణం అక్కడ పార్టీలో పెరిగిపోయిన వర్గ పోరు.. కుమ్ములాటలు.కొవ్వూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎవరైనా అక్కడ శాసనం మాత్రం దొమ్మేరు దివాణందే. దొమ్మేరు జమీందార్లుగా పేరున్న పెండ్యాల వెంకట కృష్ణారావు (కృష్ణబాబు), ఆయన సోదరుడు అచ్చిబాబు చెప్పిన మాటే వేదంగా అక్కడ చెల్లుబాటు అయ్యేది. కృష్ణ బాబు ఐదుసార్లు కొవ్వూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కొవ్వూరు ఎస్సీలకు రిజర్వ్ అయ్యింది. అప్పటి నుంచి టీవీ రామారావు, ఖా జవహర్, తానేటి వనిత (వైసీపీ), ముప్పిడి వెంకటేశ్వర రావు కొవ్వూరు నుంచి గెలిచారు. వీరి గెలుపు వెనుక ఉన్నది పెండ్యాల కుటుంబమే అన్నది బహిరంగ రహస్యం. దాదాపు 23 ఏళ్ళు ఓ౦ం గా పని చేసిన చరిత్ర ఉన్న కృష్ణ బాబు అనూహ్యంగా 2012లో వైసీపీలో చేరారు. దీంతో కంగారుపడిన టిడిపి శ్రేణులకు ఆయన సోదరుడు అచ్చిబాబు అండగా నిలబడ్డారు. ఆ తర్వాత ఎన్నికల్లో ఖా జవహర్ టీడీపీ నుంచి గెలిచి మంత్రి అయ్యారు. 2019లో జగన్ హవాలో తానేటి వనిత కొవ్వూరులో గెలిచి హోం మంత్రి అయ్యారు. ఆ గెలుపు వెనక ఉన్నది కృష్ణ బాబు అల్లుడు రాజీవ్ కృష్ణ అని ఆయన వర్గం ప్రచారం చేసుకుంది. ఆ టైంలో వైసిపిలో రాజీవ్ కృష్ణ ఒక వెలుగు వెలిగారు. అయితే 2024లో సీన్ మారింది. కూటమి ప్రభంజనంలో టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు ఇక్కడ నుంచి గెలిచారు. ఆ గెలుపునకు అచ్చిబాబు మద్దతు తోడ్పడింది. ఈ తరుణంలో కృష్ణబాబు మృతి చెందడం, ఆయన అల్లుడు రాజీవ్ కృష్ణ టిడిపి గూటికి చేరడం జరిగిపోయాయి. అయితే ఈ చేరిక తనకు తెలియకుండానే జరిగిందని స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తనను కలిసిన కార్యకర్తలతో చెప్పినట్టు తెలుస్తోంది. అటు అచ్చిబాబు కూడా అధిష్టానం వైఖరితో అలకబూనారు. 2019-24 మధ్యకాలంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నప్పుడు వారికి అండగా నిలబడింది స్థానిక తెలుగుదేశం నాయకులు. అయితే తమకు తెలియకుండా రాజీవ్ కృష్ణను అధిష్టానం పార్టీలో చేర్చుకోవడంపై వారు మనస్థాపం చెందినట్టు చెబుతున్నారు. ఎవరైతే తమని ఇబ్బందులు పెట్టారో వాళ్లకి పార్టీలో పెద్దపీట వేయడం ఏంటనేది వారి వాదన. మరోవైపు అన్ని సర్దుకుంటాయని పార్టీ హై కమాండ్ భావిస్తోంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి ఆలా కనిపించడం లేదు. మొదటి నుంచి మాజీ మంత్రి జవహర్‌ను కొవ్వూరు టీడీపీలోని ఒక వర్గం వ్యతిరేకిస్తోంది. ఇప్పుడు రాజీవ్ కృష్ణ, జవహర్ ఏకం అయ్యారు అనేది వారి వెర్షన్. రాజీవ్ కృష్ణ, జవహర్ ఆశీస్సులతో సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతూ ఫ్లెక్సీలు వెలియడాన్ని సాక్ష్యంగా చెబుతున్నారు. నిజానికి 2024లో కొవ్వూరు సీటు తనకే అని జవహర్ భావించారు. 2019 ఓటమి తర్వాత టిడిపిలో బలంగా వాయిస్ వినిపించిన వాళ్లలో ఆయన ఒకరు. కానీ గోపాలపురం నుంచి వచ్చిన ముప్పిడి వెంకటేశ్వరరావుకు అధిష్టానం ఎమ్మెల్యే సీటు ఇవ్వడంతో జవహర్ సైలెంట్ అయ్యారు. అంతా చల్లబడింది అనుకున్న సమయంలో కొవ్వూరులో కొత్త గ్రూపులు బయలుదేరడం నియోజకవర్గంలో కుమ్ములాట్లకు కారణమైంది. వైసీపీని ఇబ్బందులు పెట్టాలనుకునే ప్రయత్నంలో ఆ పార్టీ నాయకులను ఆకర్షించి సొంత పార్టీలో కుమ్ములాట్లకు కారణం అవుతోంది అద్దిష్టానం అనేది కొవ్వూరు పరిస్థితులను గమనిస్తున్న వారి విశ్లేషణ. టిడిపి హై కమాండ్ మేల్కొని కొవ్వూరు గ్రూపు తగాదాలకు వెంటనే ఫుల్ స్టాప్ పెట్టకపోతే పార్టీ కంచుకోటగా ఉన్న కొవ్వూరు చేజారిపోయే ప్రమాదం లేకపోలేదు.

## తొక్కిసలాట వెనుక అనుమానాలు




తిరుపతి, జనవరి 10, పెన్ పవర్: తిరుపతిలో తొక్కిసలాట జరిగి ఆరుగురు మరణించిన ఘటన అందరినీ కలచి వేసింది. నిజంగా ఇది దురదృష్టకరమే. కానీ ఇందులో గత ప్రభుత్వం నిర్వాకం కారణం కూడా ఉందన్నది వాస్తవం. గతంలో ఎన్నడూ లేని విధంగా 2019 నుంచి 2024 మధ్య కాలంలోనే తిరుమలలో ఈ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. గతంలో వైకుంఠ ఏకాదశికి ఒకరోజు మాత్రమే వైకుంఠ ద్వార దర్శనం ఉండేది. అదీ కాకుంటే మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ దర్శనాలు కొనసాగేవి. భక్తుల రద్దీని బట్టి వైకుంఠ ద్వార దర్శనాన్ని పొడిగించేవారు. కానీ గత ప్రభుత్వం దీనిని పూర్తిగా మార్చివేసింది. వైకుంఠ ద్వార దర్శనాన్ని పది రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీనివల్ల భక్తులకు సౌకర్యం కల్పించడం మాట దేముడెరుగు కానీ.. టీటీడీ ఆదాయాన్ని పొందడానికేనన్నది వాస్తవం. ఎంత మంది భక్తులు వస్తే అంత హుండీ నిండుతుందన్న కారణంతోనే అత్యాశతో గత ప్రభుత్వం ఈ ఆనవాయితీని తొలిసారిగా ప్రారంభించింది. తర్వాత వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిని కంటిన్యూ చేసింది. దీంతో పాటు గత ప్రభుత్వం వైకుంఠ ద్వార దర్శనం టిక్కెట్లను తిరుపతిలో ఇచ్చే ప్రక్రియను కూడా ప్రారంభించింది. అసలు తిరుమలలో శ్రీవెకంటేశ్వరస్వామి కొలువై ఉంటే తిరుపతిలో టిక్కెట్లను ఎందుకు విక్రయిస్తున్నారన్నది ఆ వెంకటేశ్వరస్వామికే ఎరుక. ఈ సంప్రదాయాన్ని కూడా ఈ పాలకమండలి కంటిన్యూ చేయడంతోనే ఈ ఘోర దుర్ఘటన తలెత్తింది. నిజానికి తిరుమలలో ఎన్ని గంటలైనా భక్తులు వేచి చూస్తూ క్యూ లైన్ లో శ్రీవారిని దర్శంచుకునే వారు. అక్కడ తొక్కిసలాట సమస్య ఉండదు. బ్రహ్మోత్సవాల సమయంలోనూ తిరుమలకు లక్షల సంఖ్యలో గరుడ వాహన సేవరోజు వచ్చినా ఇలాంటి దుర్ఘటన ఎన్నడూ జరగలేదు.కారణంగానే ఈ ఘటన జరిగిందని చివరకు ముఖ్యమంత్రి చంద్రబాబు సయితం అంగీకరించారు. అది ఈ పాలకవర్గం చేసిన తప్పు అని ఆయన అభిప్రాయపడ్డారు. అదే సమయంలో మరొక అనుమానం కూడా అందరిలోనూ నెలకొంది. కావాలని ఈ దుర్ఘటనకు బాధ్యులు అయిన వారు పోలీసుల్లో ఉన్నారా? అన్న అనుమానం కూడా పాలకపక్షం నుంచి వ్యక్తమవుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు ఇదే రకమైన అనుమానాలను వ్యక్తం చేశారు. పోలీసులు పదకొండు వందల మంది అక్కడ ఉన్నప్పటికీ దుర్ఘటన జరిగిందంటే ఏదో బలమైన కారణం ఉండి ఉంటుందన్న వారి అనుమానాన్ని జ్యుడిషియల్ విచారణలోనే తేలనుంది. మొత్తం మీద తిరుపతి ఘటనపై జగన్ బ్యాచ్ చుట్టూ అనేక అనుమానాలు కలుగుతున్నాయి.అంటే పోలీసుల్లోనే జగన్ అంటే అభిమానం ఉన్న వారు ఈ పనికి పాల్పడ్డారా? అన్నది విచారణలో తేలనుంది. బుడమేరు విజయవాడను ముంచెత్తినప్పుడు కూడా ఇదే తరహా ఆరోపణలు వినిపించాయి. కృష్ణా బ్యారేజీ వద్ద బోట్లు అడ్డుకట్ట వేసి గేట్లు విరగేటట్లు కొందరు ప్రయత్నం చేశారని అప్పట్లో అధికార పార్టీ నేతలు ఆరోపించారు. ఆ బోటును అక్కడి నుంచి తొలగించడానికి పెద్ద యుద్ధమే చేయాల్సి వచ్చింది. అలాగే గేటును పునర్నించేందుకు అష్టకష్లాలు పడాల్సి వచ్చింది. ఇప్పుడు కూడా తిరుపతి ఘటనపై కూడా అలాంటి అనుమానాలు కలుగుతున్నాయని అధికార పార్టీ నేతలు చెబుతున్నారు. పోలీసులు కావాలనే తొక్కిసలాటకు కారణమయ్యారని ప్రత్యక్ష సాక్షులతోపాటు బాధితులు కూడా చెబుతున్నారని పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఈ అనుమానాలకు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి.

## అడ్డంగా బుక్కైన పేర్ని నాని



విజయవాడ, జనవరి 10,పెన్ పవర్: మాజీ మంత్రి పేర్ని నాని చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. రేషన్ బియ్యం పక్కదారిపై పోలీసులకు కీలక ఆధారాలు లభించినట్లు సమాచారం. మచిలీపట్నంలోపౌరసరఫరాల శాఖకు సంబంధించి గోదాములు దాదాపు 7వేల బస్తాల బియ్యం మాయమైన సంగతి తెలిసిందే. ఆ గోదాములు పేర్ని నాని భార్య జయసుధ పేరిట ఉన్నాయి. ఈ నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పేర్ని నాని భార్యతో పాటు గోదాము మేనేజర్ మానస్ తేజ కు సైతం నోటీసులు జారీ చేశారు. అటు పేర్ని నాని భార్య పోలీస్ విచారణకు సైతం హాజరయ్యారు. ఇంకోవైపు నానికి సైతం పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ తరుణంలో ఈ కేసులో కీలక ఆధారాలు పోలీసులకు పట్టుబడినట్లు సమాచారం. మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అధికారులు ఎన్నికల విధుల్లో ఉండగా.. బియ్యం పక్కదారి పట్టించినట్లు అనుమానిస్తున్నారు. ఇందుకోసం మినీ వ్యానులను వాడినట్లు తెలుస్తోంది.పేర్ని నాని భార్య జయసుధ పేరిట ఇక్కడ గోదాములు ఉన్నాయి. వైసిపి హయాంలో పౌరసరఫరాల శాఖకు ఈ గోదాములను అద్దెకు ఇచ్చారు. రేషన్ బియ్యం ఈ గోదాముల్లో నిల్వ చేస్తుంటారు. వీటికి మేనేజర్ గా మానస తేజ్ ఉన్నారు. ఆయన నెలవారి జీతం 12 వేల రూపాయలు. అయితే ఒకేసారి మానస తేజ అకౌంట్ నుంచి పేరుని నాని ఎకౌంటుకు లక్ష 75 వేల రూపాయలు బదిలీ చేయడంపై అనుమానాలు ఉన్నాయి. తన యజమాని భర్తకు అంత మొత్తంలో మేనేజర్ పంపడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మానస తేజ అకౌంట్లో సుమారు 25 లక్షల మేర లావాదేవీలు జరిగినట్లు కూడా గుర్తించారు. అందులో ఆయన వ్యక్తిగత అవసరాల కోసం ఏడు లక్షల రూపాయలు ఖర్చు చేసినట్లు కూడా పోలీస్ విచారణలో తేలినట్లు తెలుస్తోంది. తక్కువ జీతానికి పనిచేస్తున్న మానస తేజకు అంత మొత్తంలో డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని పోలీసులు విచారణ చేపడుతున్నారు. పోలీసులకు కీలక ఆధారాలు లభించడంతో.. కోర్టు అనుమతితో ఒకరోజు కస్టడీలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఈ బ్యాంకులో నగదు లావాదేవీల విషయంపై ప్రశ్నించినట్లు సమాచారం. మేనేజర్ మానస తేజ తో పాటు డ్రైవర్ మంగారావు, మిల్లర్ ఆంజనేయులను పోలీసులు విచారించారు. అయితే మేనేజర్ పోలీస్ విచారణకు సహకరించలేదని తెలుస్తోంది. దీంతో నిందితులను మరో ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమవుతున్నారు. మంత్రిగా ఉంటూ పేర్ని నాని అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు ఆయన చుట్టూ ఈ కేసు తిరుగుతోంది. అయితే నిందితులు పేర్ని నాని పేరు ఎక్కడ బయట పెట్టడం లేదు. రేషన్ బియ్యం తరలించడంలో మాజీమంత్రి నానికి సంబంధం లేదని.. తామే విక్రయించామని వారు పోలీసులకు చెబుతున్నారు. ఇంతటి భారీ మొత్తంలో బియ్యం తరలించడం అక్కడ పనిచేసే వారితో సాధ్యం కాదని.. కచ్చితంగా నాని హస్తం ఉందని అనుమానిస్తున్నారు. అందుకే ఆయన చుట్టూ ఉచ్చు బిగిస్తున్నారు. మొత్తానికైతే ఈ రేషన్ బియ్యం పంపిణీ వ్యవహారంలో మాజీ మంత్రి పేర్ని నానిని అరెస్టు చేసేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# డిఫెన్స్ ఆడగలిగితే అతను ప్రతి మ్యాచ్‌లో సెంచరీ కొట్టగలడు



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో విఫలమైన సంగతి తెలిసిందే. పంత్ నుంచి అడపాదడపా ఇన్నింగ్స్ లు మినహాయిస్తే ఒక్క మ్యాచ్ విన్నింగ్ నాక్ కూడా రాలేదు. 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో 254 పరుగులు మాత్రమే చేయగలిగాడు . ఎన్నో అంచనాల మధ్య ఆస్ట్రేలియా గడ్డపై అడుగుపెట్టిన పంత్ విఫలం కావడం టీమిండియా విజయావకాశాలపై ప్రభావం చూపించింది. ఈ సిరీస్ లో పంత్ షాట్ సెలక్షన్ పై తీవ్ర విమర్శలు వచ్చాయి. అయితే ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన టీమిండియా ఆఫ్ స్పిన్నర్ రవి చంద్రన్ అశ్విన్ పంత్ సామర్థ్యాన్ని కొనియాడాడు. అశ్విన్ మాట్లాడుతూ.. " రిషబ్ పంత్ కు అన్ని షాట్స్ ఆడగలిగే సామర్థ్యం ఉంది. అతనికి రివర్స్ స్వీప్, స్లాగ్ స్వీప్ లాంటి షాట్స్ ఆడగలడు. సమస్య ఏమిటంటే ఈ షాట్‌లన్నీ హై-రిస్క్ షాట్‌లు. తన డిఫెన్స్‌తో అతను 200 బంతులు ఎదుర్కొంటే ప్రతి గేమ్‌లో తప్పకుండా పరుగులు సాధిస్తాడు. తన గేమ్ ను మెరుగు పర్చుకుంటే ప్రతి మ్యాచ్ లో 100 పరుగులు కొడతాడు. సిడ్నీ టెస్టులో రెండు రెండు వేర్వేరు నాక్‌లు ఆడాడు. తొలి ఇన్నింగ్స్ లో 40 పరుగులు చేసినా ఎవరు గుర్తించలేదు. రెండో ఇన్నింగ్స్ లో వేగంగా హాఫ్ చేసిన ఇన్నింగ్స్ కి ప్రశంసలు లభించాయి". అని ఈ దిగ్గజ స్పిన్నర్ చెప్పుకొచ్చాడు.

కారు ప్రమాదంలో రోడ్డు ప్రమాదానికి గురైన పంత్.. తన పునరాగమనాన్ని ఘనంగా చాటుకున్నాడు. దాదాపు రెండేళ్ల తర్వాత టెస్ట్ క్రికెట్ లోకి అడుగుపెట్టిన ఈ యువ వికెట్ కీపర్.. రీ ఎంట్రీలో తన తొలి టెస్ట్ మ్యాచ్ లో సెంచరీతో సత్తా చాటాడు. చెన్నై వేదికగా జరిగిన తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్ లో 124 బంతుల్లో సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ప్రస్తుతం బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆడుతూ బిజీగా ఉన్నాడు. ఐపీఎల్ చరిత్రలో రిషబ్ పంత్ కు కనీ వినీ ఎరుగని ధర లభించింది. వేలానికి ముందు ఖచ్చితంగా భారీ ధర పలుకుతాడని ఆశించిన అతనిపై కోట్ల వర్షం కురిసింది. ఇటీవలే 2024 మెగా వేలంలో రూ. 27 కోట్ల రూపాయలకు రిషబ్ పంత్ ను లక్నో సూపర్ జయింట్స్ దక్కించుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే ఇది అత్యధిక ధర కావడం విశేషం.

# తలకు తగిలిన బ్యాట్.. వార్నర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం



**హైదరాబాద్ పెన్ పవర్:** బిగ్ బాష్ లీగ్ లో ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ కు పెను ప్రమాదం నుంచి బయటపడ్డాడు. సిడ్నీ థండర్ తరపున ఆడుతున్న వార్నర్.. హెూబర్ట్ హరికేన్స్ తో శుక్రవారం (జనవరి 10) జరిగిన మ్యాచ్ లో ఈ సంఘటన జరిగింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్ లో లే మెరెడిత్ వేసిన బంతిని వార్నర్ మిడాఫ్ దిశగా ఆడాడు. ఈ దశలో బ్యాట్ విరిగి వార్నర్ తల వెనుక భాగంలో తగిలింది. అదృష్టవశాత్తు వార్నర్ తలకు ఎలాంటి గాయం కాలేదు. ఈ సంఘటనను బిగ్ బాష్ లీగ్ తమ అధికారిక ఎక్స్ లో వీడియో షేర్ చేశారు. అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన వార్నర్ బిగ్ బాష్ లీగ్ లో అదరగొడుతున్నాడు. ఈ లీగ్ లో వరుసగా రెండో హాఫ్ సెంచరీతో చెలరేగుతున్నాడు. హెూబర్ట్ హరికేన్స్ పై నేడు 66 బంతుల్లో 7 ఫోర్లతో 88 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. జట్టు చేసిన 164 పరుగుల్లో వార్నర్ ఒక్కడే సగానికి పైగా పరుగులు చేయడం విశేషం. ఈ మ్యాచ్ లో వార్నర్ రాణించినా హెూబర్ట్ హరికేన్స్ పై సిడ్నీ థండర్ ఓడిపోయింది. మొదట బ్యాటింగ్ చేసిన సిడ్నీ థండర్ వార్నర్ (88) రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో హెూబర్ట్ హరికేన్స్ మరో 19 బంతులు మిగిలి ఉండగానే ఛేజ్ చేసింది. టిమ్ డేవిడ్ 38 బంతుల్లో 66 పరుగులు చేసి జట్టుకు ఒంటి చేత్తో విజయాన్ని అందించాడు. అతని ఇన్నింగ్స్ లో 4 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి.

# అంతర్జాతీయ క్రికెట్‌కు టీమిండియా ఫాస్ట్ బౌలర్ రిటైర్మెంట్



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత పేసర్ వరుణ్ ఆరోన్ అంతర్జాతీయ క్రికెట్ ను రిటైర్మెంట్ ప్రకటించాడు. 35 ఏళ్ల ఆరోన్ శుక్రవారం (జనవరి 10) సోషల్ మీడియా వేదికగా రిటైర్మెంట్ అవుతున్నట్టు తన నిర్ణయాన్ని తెలిపాడు. "గత 20 సంవత్సరాలుగా క్రికెట్ ఆడినందుకు సంతోషంగా ఉంది. దేవుడు, నా కుటుంబం, స్నేహితులు, సహచరులు, కోచ్‌లు, సహాయక సిబ్బంది, అభిమానులు లేకుండా ఈ ప్రయాణం సాధ్యమయ్యేది కాదు. నా క్రికెట్ ప్రయాణంలో సహకరించిన వారందరికీ నా కృతజ్ఞతలు". అని ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వరుణ్ ఆరోన్ తెలిపాడు.

2011 లో వరుణ్ ఆరోన్ ఐపీఎల్ లో అద్భుతంగా రాణించి ఇంగ్లాండ్ పై తొలిసారి భారత వన్డే జట్టులో చోటు సంపాదించాడు. అదే సంవత్సరం నవంబర్ లో వెస్టిండీస్ పై టెస్ట్ అరంగేట్రం చేశాడు. గంటకు 150 కిలో మీటర్ల వేగంతో బౌలింగ్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షించాడు. టీమిండియా తరపున కేవలం 9 టెస్టులు.. 9 వన్డేలు మాత్రమే ఆడాడు. టెస్టుల్లో 18 వికెట్లు తీసిన ఆరోన్ వన్డేల్లో 11 వికెట్లు పడగొట్టాడు. అయితే ఆ తరవాత పేలవ ఫామ్ కారణంగా భారత జట్టులో స్థానం కోల్పోయాడు. 2015 లో చివరిసారిగా భారత జట్టు తరపున చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. బెంగళూరు వేదికగా జరిగిన ఈ టెస్టులో ఆరోన్ పెద్ద రాణించకపోవడంతో జట్టులో స్థానం కోల్పోయాడు. ఈ పదేళ్లలో ఐపీఎల్ తో పాటు దేశవాళీ క్రికెట్ ఆడుతూ వచ్చాడు. ఐపీఎల్ లో 52 మ్యాచ్ లాడిన ఈ పేసర్ 44 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు.

# టాప్ 10 లిస్ట్.. గేమ్ చేంజర్ థియేటర్ కౌంట్ ఎంత?

ఎత్నిక్ వేర్‌లో నిక్కీ తంబోలి అద్భుతమైన ఫోటోషూట్



నారింజ రంగులో సందీప ధర్ మచ్చలేని లుక్స్





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ కాంబినేషన్‌లో రూపొందిన భారీ పాన్ ఇండియా చిత్రం 'గేమ్ చేంజర్' సంక్రాంతి బరిలో సందడి చేయబోతోన్న విషయం తెలిసిందే. ఈ సినిమా టీజర్, ట్రైలర్ విడుదల తర్వాత ప్రేక్షకులలో మరింత ఉత్సాహాన్ని నింపింది. ప్రపంచవ్యాప్తంగా 6600 పైగా థియేటర్లలో ఈ చిత్రం విడుదలవుతుండటంతో టాలీవుడ్ తరపున హైయెస్ట్ థియేటర్ కౌంట్ సాధించిన చిత్రాల జాబితాలో స్థానం సంపాదించింది.

ఈ రేంజ్ రీచ్ కావడం సినిమాపై ప్రేక్షకుల అంచనాలను మరింత పెంచింది. గత ఏడాది పుష్ప 2 పది వేల థియేటర్స్ లో విడుదలై టాప్ లో కొనసాగుతోంది. ఇక 'గేమ్ చేంజర్' కూడా సంక్రాంతి రేసులో మరింత ఆకర్షణీయంగా నిలుస్తోంది. నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. శంకర్ దర్శకత్వ ప్రతిభతో సినిమా విజువల్ ట్రీట్‌గా మారబోతుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.

'గేమ్ చేంజర్' థియేటర్ల కౌంట్ విషయంలో కొత్త రికార్డులు నమోదు చేయనుంది. టాలీవుడ్‌లో ఇప్పటికే పుష్ప-2, ఆర్ఆర్ఆర్ వంటి సినిమాలు ఈ లెక్కల్లో సత్తా చూపాయి. వాటితో పోలిస్తే 'గేమ్ చేంజర్' థియేటర్ కౌంట్ హిందీలో కాస్త తక్కువే. ఇక చరణ్ సినిమా మరోసారి పాన్ ఇండియా సినిమాగా ప్రేక్షకుల హృదయాలను గెలుచుకునే ప్రయత్నంలో ఉంది. హైయెస్ట్ థియేటర్ కౌంట్ సాధించడం పక్కా విజయం వైపు తీసుకెళ్తుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

ఇప్పటివరకు టాలీవుడ్ నుండి హైయెస్ట్ థియేటర్ కౌంట్ సాధించిన సినిమాలలో ప్రభాస్ సినిమాలే ఎక్కువగా ఉన్నాయి. బాహుబలి నుంచి ప్రభాస్ సినిమాలు 6 వేలకు తక్కువ ఉండడం లేదు. ఇక పుష్ప 2తో బన్నీ %===% రికార్డులను బ్రేక్ చేసి టాప్ లో కొనసాగుతున్నాడు. దేవర 6వ స్థానంలో ఉండగా గేమ్ చేంజర్ ఆ లిస్టులో 9వ స్థానంలో నిలవడం గమనార్హం.

**టాలీవుడ్ హైయెస్ట్ థియేటర్ కౌంట్ మూవీస్**

1. పుష్ప 2 - 10,410
2. ఆర్ఆర్ఆర్ - 10,200
3. బాహుబలి 2 - 8500-9000
4. కల్కి 2898 ఎడి - 8400-8500
5. సాహెూ - 7978
6. దేవర పార్ట్ 1 - 7100-7250
7. రాధే శ్యామ్ - 7010
8. ఆదిపురుష్ - 7000
9. గేమ్ చేంజర్ - 6550
10. సలార్ పార్ట్ 1 - 620

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com